RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 07 మే 2026 గురువారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:285

## స్టాలిన్‌తో రజనీకాంత్ భేటీ.. ఓటమి వేళ సంఘీభావం



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. డీఎంకే ఓటమి నేపథ్యంలో ఆ పార్టీ అధినేత ఎంకే స్టాలిన్‌తో సూపర్‌స్టార్ రజనీకాంత్ ఇవాళ చెన్నైలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుపై తీవ్రమైన రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల్లో డీఎంకే ఓటమి పాలైన నేపథ్యంలో స్టాలిన్‌కు సంఘీభావం తెలిపేందుకే రజనీకాంత్ ఆయన్ను కలిశారని సమాచారం. ఈ కష్టకాలంలో తాను ఆయనకు అండగా ఉంటానని రజనీ భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. కొంతసేపు జరిగిన ఈ భేటీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

వార్తా 2 లో

# నా పర్యటనలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి:

## డిజిపి సివి ఆనంద్ తో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మే 6: నా పర్యటనల సమయంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలపవద్దని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి డిజిపి సివి ఆనంద్ కు సూచించారు. ముఖ్యమంత్రి బుధవారం నాడు ఢిల్లీ వెళ్తున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని, ముఖ్యమంత్రి వాహనాలు వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపివేసి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిజిపి కి ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడాల్సి రావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోందని, క్షేత్రస్థాయి అధికారులు దీనిని గంభీరంగా పరిగణించాలని డిజిపి సివి ఆనంద్ అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పటిష్టం చేసేందుకు అడిషనల్ డిజిపి ఆధ్వర్యంలో త్వరలోనే 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నామని ప్రస్తుతం విధివిధానాలను రూపొందిస్తున్నామని డిజిపి సివి ఆనంద్ వెల్లడించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా, సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి సత్వర నిర్ణయాలు తీసుకోవాలని, సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని డిజిపి సివి ఆనంద్ సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ లేకుండా చూడాలని, ఐఎస్ డబ్ల్యూ, సీఎస్ డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతల విభాగం అధికారులు కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, సైబరాబాద్ సిపి ఎం. రమేష్, మల్కాజిగిరి సిపి బి. సుమతి, ఫ్యూచర్ సిటీ జాయింట్ సిపి చందనా దీప్తి, రైల్వేలు మరియు రోడ్డు సేఫ్టీ ఐజిపి రమేష్ నాయుడు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఐఎస్డబ్ల్యూ ఓఎస్డి కమలాసన్ రెడ్డి, సిఎంఎస్జి ఎస్పీ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు..!

## మెట్రో ఫేజ్-2కి అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



హైదరాబాద్ మెట్రో ఫేజ్ -2కి అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారుకేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో సీఎం రేవంత్ రెడ్డి అరగంట పాటు సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతులను వెంటనే మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రో ప్రాజెక్టును పూర్తి ఆధీనంలోకి తీసుకున్నట్లు, రెండో దశలోని పనులకు సంబంధించి డిపిఆర్ లను వెంటనే ఆమోదించాలని కేంద్రమంత్రిని కోరారు.

## పంటలు కొంటారా... లేక తన్నులు తింటారా - కేటీఆర్

వార్తా 2 లో





# కేటీఆర్ ఓ 420..

## కేటీఆర్ ది దొంగల బ్యాచ్. పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్




హైద్రాబాద్ మే 6:కేటీఆర్ ఓ 420..కేటీఆర్ ది దొంగల బ్యాచ్ అని పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు.బుధవారం గాంధీ భవన్ లో పిసిసి వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీష్ తో కలిసి మాట్లాడారు.

పాస్ పోర్ట్ కుంభకోణం మొదలై భూముల కుంభకోణం వరకు కేటీఆర్ కుటుంబమే ఉంది.

కేటీఆర్ నీ స్థాయి ఏంటి... నువ్వా రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి ని విమర్శించేది.

ఉధ్యమం లో దొంగచాటుగా వచ్చిచేరి..కేకే మహేందర్ రెడ్డి గొంతు కోసావు.

యువతను మద్యానికి అలవాటు చేసి రాష్ట్ర భవిష్యత్ ను బిఆర్ఎస్ నాశనం చేసిందని దుయ్యబట్టారు.

ఏం చేసారని ఒకే కుటుంబం లొ ఉన్న వారందరికీ పదవులు..

దలితుడిని ముఖ్యమంత్రి చేయకుంటె తలనరుక్కుంటా అన్నారు... కేసీఆర్ కు ఇప్పుడు తల ఉందా లేదా..

బిఆర్ఎస్ హాయాం లొ జరిగిన ఆగడాలు ప్రజలు ఇంకా మర్చిపోలేదు కేటీఆర్.

మాదకద్రవ్యాల ప్రభావం తో కేటీఆర్ ఇలామాట్లాడుతున్నారనే అనుమానం ఉంది.బండిసంజయ్ పిట్టల దొరలా మారడు.

సీబీఐకి కేసు అప్పగిస్తే పొడిచేస్తామన్నారు...6 నెలలుగా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.జాతీయ స్థాయి రాజకీయాలు వేరు.. రాష్ట్ర స్థాయిలో రాజకీయాలు వేరు.

జాతీయ స్థాయిలో సీపీఎం తొ దోస్తీ కొనసాగుతుంది.కేరళ స్థాయిలో సీపీఎం తొ పోరాటం ఉంటుంది.

తమిళనాడు లో డీఎంకే తొ ఎన్నికలకు వెల్లినా ఆ రాష్ట్ర పరిస్థితుల నేపథ్యంలోనే టీవికే కు మద్దతు ఇచ్చామని స్పష్టం చేశారు.

# వైద్య, ఆరోగ్యశాఖలో

## 18 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం

నారాయణఖేడ్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.

వార్తా 2 లో



## పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశం. ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తున్నాం.

వార్తా 12 లో



ప్రజాబలం

07 మే 2026 గురువారం

# మాస్ తో పెట్టుకుంటే మడతే...

దేశ రాజకీయాల్లో చరిత్రలో గత రెండేళ్లు అత్యంత కీలకమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచాయి. తమ రాష్ట్రాల్లో ఎదురులేని నాయకులుగా వెలుగొందిన అగ్రనేతలు నేడు తమ సొంత గడ్డపై ఓటమి పాలయ్యారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఢిల్లీ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. 2026లో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు మమతా బెనర్జీ రాజకీయ జీవితంలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయాయి. ముఖ్యమంత్రిగా ఉంటూ ఆమె తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో పరాజయం పాలయ్యారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో ఆమె 15వేల ఓట్లకుపైగా తేడాతో ఓటమి చెందారు. ఈ ఓటమిని మమతాబెనర్జీ జీర్ణించుకోలేకపోయారు. ఇది ప్రజాతీర్పు కాదని, కేవలం లూటీ మాత్రమేనని ఆమె తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గత చరిత్రను పరిశీలిస్తే 2021 ఎన్నికల్లో కూడా ఆమె నందిగ్రామ్ నియోజకవర్గంలో ఇదే సువేందు అధికారి చేతిలో ఓడిపోయారు. అయితే అప్పట్లో ఆమె పార్టీ ఘన విజయం సాధించడంతో ఆమె ముఖ్యమంత్రిగా కొనసాగారు. కానీ 2026లో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేక, బీజేపీ  రాజకీయ వ్యూహాల ఒత్తిడి ఆమె పతనానికి దారి తీశాయి. దక్షిణ భారత రాజకీయాల్లో బలమైన నేతగా గుర్తింపు పొందిన ఎంకే స్టాలిన్‌కు కూడా 2026 చేదు అనుభవాన్ని మిగిల్చింది. మే 2026లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధినేత స్టాలిన్ తన నియోజకవర్గం కొలత్తూరులో ఊహించని విధంగా ఓడిపోయారు. వరుసగా మూడుసార్లు ఇక్కడి నుంచి గెలిచిన ఆయనకు ఈసారి ఓటరు మొహం చాటేశారు. టీవీకే పార్టీ అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో ఆయన 8, 795 ఓట్ల స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. ఈ ఓటమి స్లాలిన్‌ను, డీఎంకే శ్రేణులను తీవ్ర ఆత్మరక్షణలోకి నెట్టింది. ఒక ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం అనేది ఆ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ గాలికి నిదర్శనంగా చెబుతున్నారు.గతంలో కూడా ఇలాంటి ఉద్దండులు ఓడిపోయిన చరిత్ర ఉంది. రాజకీయాల్లో అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేరుకున్న అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ ఓటర్లు 2025లో షాక్ ఇచ్చారు. ఫిబ్రవి 2025లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఓటమి చెందారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ చేతిలో ఆయన సుమారు మూడు వేలకుపైగా ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. అధికారంలో ఉన్న వారు ఓడిపోవడం అనే ప్రక్రియ 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి ఊపందుకుంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. దీని వల్ల అప్పటి ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్(రాజస్థాన్), భూపేష్ బఘేల్(చత్తీస్‌గఢ్) తమ కుర్చీలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. మమతా బెనర్జీ, స్టాలిన్, కేజ్రీవాల్ వంటి నాయకులు తమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోవడం అనేది కేవలం వ్యక్తిగత ఓటమి కాదు. పశ్చిమ బెంగాల్‌లోనని కీలకమైన నియోజకవర్గం భవానీపూర్‌లో హోరాహోరీ పోరు ముగిసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి, మమతా బెనర్జీని 15,114 ఓట్ల తేడాతో ఓడించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గం ఆరంభం నుంచే అందరి దృష్టిని ఆకర్షించింది. యాదృచ్ఛికంగా, భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్‌లో కూడా సువేందు అధికారి 9000కుపైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ ఓటమి తృణమూల్‌కు, ముఖ్యంగా మమతాబెనర్జీకి బిగ్ షాక్ అనే చెప్పాలి. ఈసారి బెంగాల్‌లో కాషాయ తుపాను సంచలనాలు నమోదు చేసింది. చాలా జిల్లాల్లో కమలా పువ్వులు వికసించాయి. అనేక చోట్ల తృణమూల్ కాంగ్రెస్‌ను దాదాపుగా తుడిచిపెట్టేశారు. నందిగ్రామ్, భవానీపూర్ అనే రెండు నియోజకవర్గాల్లో సువేందు అధికారి పోటీ చేయంతో అందరి దృష్టి ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాలపై పడింది. నందిగ్రామ్‌లో సువేందు సమీప ప్రత్యర్థి తృణమూల్‌కు చెందిన పవిత్ర కర్. ఈ అభ్యర్థి ఎన్నికలకు ముందు బీజేపీని వీడి తృణమూల్‌లో టికెట్ పొందారు. ఈ పవిత్ర కర్ ఒకప్పుడు సువేందు సహాయంతో బీజేపీలో చేరారని వినికిడి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో సువేందు ఈ అభ్యర్థిని ఓడించారు. అది ఆయా పార్టీల పతనాన్ని లేదా ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని సూచించే కీలక సంకేతం. ఇక అస్సాంలో  అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న, మూడుసార్లు ఎంపీగా గెలిచిన గౌరవ్ గొగోయ్ తన సొంత ఇలాకా జోర్హాట్‌లో ఓటమి పాలవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది. మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసుడిగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన గౌరవ్.. బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో దాదాపు 22,000 ఓట్ల భారీ తేడాతో పరాజయం పాలయ్యారు. తన లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పట్టు కోల్పోవడం గమనార్హం.గౌరవ్ గొగోయ్ ఓటమికి ప్రధాన కారణం ప్రజలకు అందుబాటులో లేకపోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఆయన క్షేత్రస్థాయిలో తగినంతగా కనిపించలేదని.. కేవలం తన తండ్రి పేరు మీద, అహోం సామాజిక వర్గ సమీకరణాల మీద అతిగా ఆధార పడటం బెడిసి కొట్టిందని చెబుతున్నారు. అలాగే బీజేపీ వ్యూహాత్మకంగా గౌరవ్‌ను 'జాతీయ రాజకీయాలకు మాత్రమే సరిపోయే నేత'గా చిత్రీకరించడంలో సఫలమైందని పేర్కొంటున్నారు. స్థానిక సమస్యల కంటే ఢిల్లీ రాజకీయాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తారన్న ప్రచారం ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేసిందని వివరిస్తున్నారుభారత రాజకీయాల్లో ఇప్పుడు కొత్త నాయకత్వానికి, మార్పుకు సమయ ఆసన్నమైందని ఫలితాలు నిరూపిస్తున్నాయి.  రాబోయే కాలంలో ఈ నాయకులు తిరిగి పంజుకుంటారా లేదా కొత్త శక్తులు మరింత బలోపేతం అవుతాయా అనేది వేచి చూడాలి.

# వైద్య, ఆరోగ్యశాఖలో

# 18 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం

**అతి త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం లు , నర్సింగ్ ఆఫీసర్ల ఫలితాలు విడుదల చేస్తాం.**

**విద్యా, వైద్య, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం.**

**బాలసదనాలను ప్రభుత్వ, CSR నిధులతో అభివృద్ధి చేస్తాం.**

**అంగన్వాడీలను, బాల సదనాలను కాపాడుకునే గురుతర బాధ్యత ప్రభుత్వానిధి.**

**అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తాం.**

**నారాయణఖేడ్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.**





**సంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ అమలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు . రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం , ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో ANM లు, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి  కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ ప్రక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, CDPO సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పంటలు కొంటారా... లేక తన్నులు తింటారా - భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**వరంగల్ రైతు సంగ్రామ సదస్సులో ప్రభుత్వానికి హెచ్చరించిన కేటీఆర్**

**పండించిన ప్రతి గింజను కొనేదాకా కాంగ్రెస్ని వదిలిపెట్టం**

**రాష్టంలోని రైతన్నల అవస్థలపై కష్టాలపై ఆవేదన**

**కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగేళ్ల అయిన సందర్భంగా వరంగల్ లో సభ**

**రాహుల్ గాంధీ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర రైతులను వంచించారు అన్న కేటీఆర్**

**కాంగ్రెస్ వచ్చింది గతంలో ఉన్న వ్యవసాయ సంక్షోభాన్ని తెచ్చింది అన్న కేటీఆర్**

**పలు తీర్మానాలను చేసిన రైతు సంగ్రామ సదస్సు**



రైతులు పండించిన పంటలను కొంటారా లేదా 70 లక్షల తెలంగాణ రైతన్నల చేతిలో తన్నులు తింటారా అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రైతన్నల పంటలను కొనకుంటే గ్రామ గ్రామాన తెలంగాణ రైతన్నలు నాగళ్లను మడత పెట్టి మరి సరిహద్దుల వరకు ఉరికిస్తారని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ రైతన్నల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయొద్దని కేటీఆర్ హెచ్చరించారు.

తెలంగాణలో రైతన్నల పంటలు అన్ని చివరి గింజ దాకా కొనేదాకా కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేదే లేదని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగు సంవత్సరాలైనా ఒక్క హామీని నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు సంగ్రామ సదస్సు సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తున్న తీరుపైన విరుచుకుపడ్డారు.

రైతన్నలు ఆందోళన చెందవద్దని, ఆత్మహత్యల గురించి ఆలోచించవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అవసరమైతే కాలర్ పట్టుకొని కాంగ్రెస్ పార్టీని నిలదీద్దామని, గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను తన్ని తరిముదాము కానీ ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కేవలం కొన్న పంటలకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందన్న ఏకైక ఉద్దేశంతోనే రాష్ట్రంలోని రైతన్నలను మోసం చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.

రేవంత్ రెడ్డికి సిగ్గు, శరం ఉంటే రైతన్నల కష్టాలను పట్టించుకోవాలని, లేకుంటే తెలంగాణ రైతన్నలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన్ని తరిముతామని హెచ్చరించారు. గత 48 గంటల్లో దాదాపు ఎనిమిది మంది రైతన్నలు రాష్ట్రంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణమన్నారు.

రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని చేతగాని దద్దమ్మ దగుల్బాజీ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాల్లో రైతన్నలను నిండా ముంచుతున్న కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల క్రితం రాహుల్ గాంధీని తెచ్చి రైతు డిక్లరేషన్ పేరిట అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులతో ఓట్లు వేయించుకున్నదని మండిపడ్డారు. రాహుల్ గాంధీ రైతు హామీలు ఇచ్చి డిక్లరేషన్ పేరిట ఓట్లు దోచుకొని ఢిల్లీకి పారిపోయారని, తెలంగాణ రైతన్నలు ఆత్మహత్యల పాలవుతుంటే, అవస్థలకు గురవుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

రైతు భరోసా, రైతు రుణమాఫీ, పంటలకు బోనస్, పంటల కొనుగోళ్లు, యూరియా సరఫరా, కరెంటు కోతలు ఇలా రాష్ట్ర రైతాంగం పూర్తి సంక్షోభం దిశగా పోతున్నదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేల్కొని రైతన్నల కష్టాల పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతన్నలు ఇంత అవస్థలు పడుతుంటే సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీ రైతు వారోత్సవాలు, రైతు మేళాల పేరిట టైం పాస్ చేస్తున్నదన్నారు.

ఎన్నికల ముందు 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చివరికి 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే చేసి రైతులను మోసం చేయడంతో అనేకమంది రైతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. రైతులను రెచ్చగొట్టి బ్యాంకుల నుంచి రెండు లక్షల రుణాలు తెచ్చుకోవాలి, మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు రావడం లేదు కానీ రాహుల్ గాంధీకి మాత్రం ప్రతి నెల టంచనుగా డబ్బులు పడుతున్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లో ప్రెస్ క్లబ్ లో సమావేశం పెట్టి మరి రైతులకు రుణమాఫీ అంశంలో చర్చకు రావాలని రేవంత్ రెడ్డిని సవాలు చేస్తే పారిపోయిన పిరికిపంద అని కేటీఆర్ అన్నారు.

ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో అన్నదాతలకు అడ్రస్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రం, భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. కానీ మళ్ళీ ఈ కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, పాముకాట్లు, వ్యవసాయ సంక్షోభం వంటి అన్ని సమస్యలు తిరిగి వస్తున్నాయి అన్నారు.

వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నింటిని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి మూడేళ్ల లోపే మూడు లక్షల డెబ్బై వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చి ఎవరికి దోచి పెట్టిందని కేటీఆర్ ప్రశ్నించాడు. కనీసం ఎరువులు ఇవ్వడం చేతకాని ఎధవల సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని పంటల కొనుగోలును పక్కకు పెట్టి కమిషన్లు, కాంట్రాక్టుల పైననే కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందన్నారు. రైతులు ఎండల్లో నిలబడి చక్కర వచ్చి పడిగాపులు పడి పడిపోతుంటే ఢిల్లీకి విమానాల్లో చక్కర్లు కొడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇంత వ్యవసాయ సంక్షోభ పరిస్థితులు ఉన్నా రైతు మరణాలు కొనసాగుతున్న ఇప్పటిదాకా ఒక్క సమీక్షా సమావేశాన్ని కూడా నిర్వహించిన పాపాన పోలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీజేపీ దేశంలో జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తుందన్నారు. బీజేపీ పార్టీ కూడా నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతుల నిరసనతో వెనక్కి తగ్గిందని స్వయంగా ప్రధాన మంత్రి క్షమాపణ కోరిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక నాలుగు పంట సీజన్లు వచ్చినయి కానీ పండించిన పంటను కొనుగోలు చేయమన్న ప్రతిసారి రైతులకు కష్టాలే ఎదురవుతున్నాయని, కొనుగోలు కేంద్రాలు పెట్టక, పెట్టిన కొనుగోలు కేంద్రాలలో పంటను కొనుగోలు చేయక తీవ్రంగా అవస్థల పాలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.

ఈ సందర్భంగా రైతన్నల పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, ఆత్మహత్యలకు సంతాపం ప్రకటించి రైతు మరణాల పాలైన రైతన్నలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వరంగల్ రైతు డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు చేయాలని, రైతుల రుణమాఫీని సంపూర్ణంగా పూర్తి చేయడంతో పాటు రైతు భరోసా బకాయిలు చెల్లించాలని తీర్మానాలు చేశారు.

# సంగారెడ్డి, కంది మండలాల్లో పర్యటించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

## సంగారెడ్డి మండలం లో కుల్పగూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం

## కంది మండలం బేగం పేట గ్రామం లో బిఆర్ఎస్ కార్యకర్త ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి








సంగారెడ్డి మే 6:సంగారెడ్డి, కంది మండలాల్లో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. సంగారెడ్డి మండలం కుల్పగూరు గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రైవేటు మిల్లర్ల వద్ద వడ్లు అమ్మ కూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిద్రుప్ప రఘు, బలరాం, బుచ్చిరాం లు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్త కు చెందిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి

అనంతరం బేగంపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గ్రామ కార్యకర్త ఎల్లా గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గృహం నిర్మాణం పూర్తయింది. ఎల్లా గౌడ్ ఇంటి గృహ ప్రవేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం విశేషం. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మన అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చిదృప్ప రఘు గౌడ్, మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

.. ఫోం సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి

... సంగారెడ్డి బై పాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోం సర్వీసింగ్ సెంటర్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ వెంకట్ రాజు, కౌన్సిలర్ నవాజ్ లు పాల్గొన్నారు.




## రైతుల మృతుల కుటుంబాలకు వ్యక్తిగత సహాయం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు 2 లక్షల రూపాయలు ప్రకటించారు..

లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు, గంపలపల్లి గ్రామాల్లో నిన్న జరిగిన ప్రమాద ఘటనలపై మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు తక్షణమే స్పందించి, రైతుల మృతి అత్యంత విషాదకరమని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు పేర్కొన్నారు, ప్రమాదంలో మరణించిన నలుగురు రైతుల కుటుంబాలకు తన తరపున ఒక్కొక్కరికి రూ. 2 లక్షల తక్షణ సహాయం అందజేస్తానని ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం 5లక్షల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు.. ఆ రైతుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు అన్నారు..

# మే 10 పివి రావు 75 వజయంతి వేడుకలు

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ

హైద్రాబాద్ మే 6 ;దేశం లోని ఎస్సి లకు దిక్షుచిగా నిలిచిన మాలమహనాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి వి రావు. 75 వ జయంతి వేడుకలు ఈ నెల 10 న ఘనంగా నిర్వహిస్తున్నట్లుమాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ తెలిపారు. తెలుగు రాష్ట్ర ఎస్సి లే కాదు దేశం గర్వించదగ్గ నిజాయతి నీకార్సయినా అణగారిన కులాల ప్రజల సామజిక ఉద్యమ నేత ఎస్సి లకు రాజ్యాధికారం కావాలంటే అన్ని ఎస్సి కులాలు ఐక్యత గా ఉంటేనే సాధ్యం అని చాటి చెప్పిన గొప్ప నేత పివి రావు అని అన్నారు.ఏ అగ్రకుల పార్టీల వద్ద మోకారిల్ల కుండా బాబాసాహెబ్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా లో విద్యార్థి నేత గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం స్థాపన లో సభ్యులు గా తదంతరం అదే సంఘం అధ్యక్షులు గా చేయని తప్పు కు మాల కులాన్ని అగ్రకుల పార్టీ లు మాదిగ సోదరులాచేత తీవ్రంగా అవమానించినప్పుడు మాల మహానాడు అనే ఒక ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా లో ని ఒక మారుమూల ప్రాంతం నుండి ఒక అణిచివేతకు గురైన ప్రజల పక్షన నిలబడి న పోతుల విగ్నేశ్వర్ రావు (పివి రావు) నిజమైన అంబేద్కర్ వారసుడు అని డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. 1996 నుండి 2005 వరకు ఎలాంటి మచ్చలేని నాయకులు గా ఎదిగిన అయన జన్మించి ఈ నెల 10 తారీకు వరకు 74 యేండ్లు గడిచిన అయన ఎస్సి లు అందులో ప్రధానంగా మాలల కోసం తన ఉద్యోగం, వ్యక్తి గత జీవితం త్యాగం చేసిన మహనీయుడు పి వి రావు. ఒక వైపు ప్రజాస్వామ్య విధానం లో ధర్నాలు రాస్తా రోకో లు, రైలు రోకోలు మరో వైపు అగ్రకుల పార్టీ ల కుట్రలు సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా బహిరంగ సభలు, న్యాయ పోరాటం చేసి ఎస్సి లను ఒక్కటీ చేసిన గొప్ప రాజకీయ సంకల్పం కలిగిన వ్యక్తి పి వి రావు గారి 74వ జయంతి ని ప్రతీ గ్రామం, పట్టణ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించడం మాల ల బాధ్యత అని శ్రీకృష్ణ పిలుపు ఇచ్చారు.



# వస్త్ర పరిశ్రమలకు కోటి చీరల ప్రభుత్వ ఆర్డర్ ప్రభుత్వ ఆర్డర్ ను గడువులోగా పూర్తి చేయాలి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### హాజరైన హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్









**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే –06 (ప్రజాబలం ప్రతినిధి)**రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమలకు ప్రజా ప్రభుత్వం కోటి ఇందిరా మహిళా శక్తి నూతన చీరల ఆర్డర్ ను అందజేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు.గత ఏడాది 6 కోట్ల 85 లక్షల చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం అందజేసిందని, ఈ ఏడాది రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 130 మ్యాక్స్ సంఘాలతో పాటు కరీంనగర్ జిల్లా గర్షకుర్తి, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, జనగాం, యాదాద్రి జిల్లాలకు కలిపి మొత్తం 7 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చిందని, వీటిలో 95 లక్షల చీరలు (6.3 మీటర్ల పొడవు), 5 లక్షల చీరలు (9 మీటర్ల పొడవు) ఉన్నవి ఆర్డర్ ఇచ్చారని అధికారులు తెలిపారు.రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మొత్తం కోటి చీరల ఆర్డర్ ను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన రంగుల చీరలను ఆవిష్కరించారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..కోటి మంది మహిళలకు కోటి చీరలు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే వస్త్ర పరిశ్రమ సంక్షేమం .. ఆర్థిక వృద్ధికి ఈ ఆర్డర్లు ఎంతో మేలు చేస్తాయని వెల్లడించారు. గత ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ పూర్తి చేసిన వస్త్ర పరిశ్రమ బాధ్యులను అభినందించారు.సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 60 లక్షల చీరలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు, గోచి చీరలు 5 లక్షలు మొత్తం కోటి చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిందని వెల్లడించారు. ఇప్పటికే బకాయి ఉన్న దాదాపు రూపాయలు 352 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారని స్పష్టం చేశారు. వస్త్ర పరిశ్రమ కు ఉపయోగపడేలా వేములవాడలో రూ. 50 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి యారన్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, 90 శాతం క్రెడిట్ పై యార్న్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వస్ర పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకురావాలని అన్ని కార్యక్రమాలను చేపడుతు న్నదని, పరిశ్రమలోని బాధ్యులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ వెంట ఉందని, అభివృద్ధికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.ఆర్టీసీ సమ్మెను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చించి వారి సమస్యకు పరిష్కారం చూపిందని గుర్తు చేశారు. దీంతో ఆర్టీసీలోని దాదాపు 40 వేల మంది కార్మికులకు మేలు చేకూరుతుందని వివరిం చారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని, ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు పక్కా కార్యాచరణతో ముందుకెళు _ందని వెల్లడించారు.నేతన్నకు భద్రత కింద రూ. 5 లక్షల బీమా ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని అలాగే చేనేత కార్మికులకు రూపాయల లక్షలు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 25 హెచ్ పీ ల వరకు విస్తరణ, కేటగిరీ మార్పు, ఇతర సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల ఆదేశాల మేరకు ఎస్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తు న్నామని తెలిపారువస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ఉపాధికి భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు.


అనంతరం హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..

వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళాశక్తి చీరలు నాణ్యతతో ఉన్నాయని రానున్న ప్రభుత్వ ఆర్డర్లో కూడా నిబంధనల ప్రకారం నాణ్యతతో తయారు చేయాలని సూచించారు. చీరల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యం వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించడం అలాగే మార్పు తీసుకురావడం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. సిరిసిల్ల అలాగే ఇతర ప్రాంతాల వస్త్ర పరిశ్రమ బాధ్యులు సొంతంగానే చీరలు ఇతర వస్త్రాలు నేస్తూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. మిగతా యజమానులు ఆసాములు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఆర్థికంగా సాయన్న సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

వస్ర పరిశ్రమ స్వయం సమృద్ధి సాధించాలని మార్కెట్తో అనుసంధానమై ఉండాలని ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా శక్తి చీరలను ప్రజా ప్రభుత్వం అందజేసిందని, దీంతో పరిశ్రమకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి అవకాశం ఉంటుందని వెల్లడించారు. వస్ర పరిశ్రమ యజమానులు ఆసాములు కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడకుండా యారన్ బ్యాంక్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు మార్కెట్లో వస్తున్న మార్పులను గమనిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.


జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్థానిక వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళా శక్తి చీరలు పండుగలు, ఇతర కార్యక్రమాల్లో మహిళలు ధరించడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా చీరలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల శ్రమ, పనితనానికి ఈ చీరలు గుర్తుగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాములు నాయక్, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర రావు, ఏడీ సంతోష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

















**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** నరేంద్రమోదీ మూడోవ సారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి తెలంగాణా కు విచ్చేస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ సికింద్రాబాద్‌లో బహిరంగసభ నిర్వహించడం జరుగుతోంది .ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్‌రావ్ ఆదేశాలతో బీజేపీ డాక్టర్‌సెల్ ఆధ్వర్యంలో డాక్టర్లకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్‌సెల్ అడ్వైసర్ డాక్టర్ సురెందర్ ,బీజేపీ సినీయర్ నాయకులు వై.క్రిష్ణ పాల్గోనడం జరిగినది.

# ఎమ్మెల్సీ అనంతబాబుకు బిగిస్తున్న ఉచ్చు

కాకినాడ, మే 6, సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. ఈ కేసులో సాక్షులను బెదిరించారన్న అభియోగాలపై అనంతబాబును ఒకరోజు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ కాకినాడలోని మొబైల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న అనంతబాబును పోలీసులు బుధవారం ఉదయం కస్టడీలోకి తీసుకున్నారు. భారీ భద్రత నడుమ ఆయనను రోడ్డు మార్గంలో రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు తరలించారు. ఈ రోజు మొత్తం పోలీసుల విచారణ కొనసాగనుంది.డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ప్రలోభపెట్టడం, వారిని బెదిరించడం ద్వారా కేసును పక్కదారి పట్టించేందుకు అనంతబాబు ప్రయత్నించారనేది ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో కాకినాడలోని సర్పవరం పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు ఆయనను విచారించనున్నారు. సాక్షులను ఎవరెవరి ద్వారా బెదిరించారు? దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు ప్రశ్నించనున్నారు. గతంలో విచారణ సమయంలో అనంతబాబు సహకరించలేదనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ఈ ఒకరోజు కస్టడీని పోలీసులు అత్యంత కీలకంగా భావిస్తున్నారు.విచారణ అనంతరం ఆయనను తిరిగి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఎమ్మెల్సీ కస్టడీ వార్తతో కాకినాడలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసు విచారణ నెమ్మదిగా సాగిందన్న విమర్శలు ఉన్నాయి.

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. అనంతబాబు జైలులో ఉంటూనే తన అనుచరుల ద్వారా సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఈ కస్టడీని కోరారు. సాక్షులు మాట మార్చకుండా ఉండేందుకు ఈ విచారణ అత్యంత కీలకం కానుంది. జైలు నుంచి లేదా బయట ఉన్న వ్యక్తులతో అనంతబాబు ఎవరితో మాట్లాడారు..? సాక్షులకు వెళ్లిన బెదిరింపు కాల్స్‌కు, అనంతబాబు అనుచరులకు ఉన్న సంబంధంపై పోలీసులు టెక్నికల్ ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

# స్టాలిన్‌తో రజనీకాంత్ భేటీ.. ఓటమి వేళ సంఘీభావం

మొదటి పేజీ తరువాయి

డీఎంకే కూటమిలోని వీసీకే, వామపక్షాల నేతలు కూడా పార్టీ ప్రధాన కార్యాలయం 'అన్నా అరివాలయం'లో స్టాలిన్‌ను కలిసి మద్దతు ప్రకటించారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో 234 స్థానాలకు గాను స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే కేవలం 59 సీట్లకే పరిమితమై అధికారాన్ని కోల్పోయింది. నూతనంగా రాజకీయాల్లోకి వచ్చిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 సీట్ల మెజారిటీకి చేరువలో ఆగిపోయింది.

దీంతో టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వ ఏర్పాటు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఐదు సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ షరతులతో కూడిన మద్దతు ప్రకటించగా, సీపీఐ, సీపీఎం, వీసీకే వంటి పార్టీలతో కూడా టీవీకే సంప్రదింపులు జరుపుతోంది. ఈ రాజకీయ పరిణామాల మధ్య తమిళనాడు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న గవర్నర్ ఆర్.వి. అర్లేకర్ చెన్నైకి చేరుకోవడంతో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ మరింత పెరిగింది. రాబోయే రోజుల్లో రాష్ట్రం సంకీర్ణ రాజకీయాల శకంలోకి అడుగుపెట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రెస్టారెంట్ సిబ్బందిపై రౌడీ ల దాడి

హైదరాబాద్ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల హల్చల్ కలకలం రేపింది. బిల్లు కట్టమని అడిగినందుకు రెస్టారెంట్ సిబ్బందిపై రౌడీ షీటర్లు ఏదుల ప్రసన్ రెడ్డి, ఏదుల యశ్వంత్ రెడ్డి వారి అనుచరులు కత్తులతో దాడి చేసారు. ఈ నెల 2వ తేదీన ఘటన జరిగింది. దాడి అనంతరం నిందితులు పరారీలో ఉన్నారు. గతంలో వనస్థలిపురంలో సొంత అక్క భర్త(లలిత్)ను ప్రసన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి దారుణంగా హతమార్చారు. ఉన్నతాధికారుల పేర్లు చెప్పుకుని బార్లు మరియు రెస్టారెంట్లలో నిందితులు నయా దందా సాగిస్తున్నట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు

# పవన్ వర్సెస్ విజయ్ లెక్కలు చూస్తున్న ఫ్యాన్స



కాకినాడ, మే 6 నిన్న తమిళనాడు లో ఎన్నికల ఫలితాలు బయటకు వచ్చినప్పటి నుండి సోషల్ మీడియా లో విజయ్ , పవన్ కళ్యాణ్ లను పోలుస్తూ నెటిజెన్స్ పవన్ కళ్యాణ్ పై విపరీతమైన ట్రోల్స్ వేయడం మొదలు పెట్టారు. ధైర్యం గా ఎన్నికల్లో ముందుకు వెళ్తే, విజయ్ కి వచ్చిన ఫలితాలు వస్తాయని, పవన్ కళ్యాణ్ తాను ముఖ్యమంత్రి అవ్వాలని ఎప్పుడూ పని చెయ్యలేదని , జగన్ పతనం కోసమే ఆయన పార్టీ ని పెట్టాడని, 2024 ఎన్నికల్లో చంద్రబాబు అరెస్ట్ అయ్యినప్పుడు ఏర్పడిన పొలిటికల్ స్పేస్ ని వాడుకొని , ఒక ప్రత్యామ్నాయం గా పవన్ కళ్యాణ్ ముందుకు వెళ్లుంటే ఆయనకు సీఎం అయ్యే అవకాశం ఉండేదని, కానీ ఆయన 15 ఏళ్ళ పాటు చంద్రబాబు ని సీఎం గా చూడాలని కోరుకుంటున్నాడని ఇలా చాలా మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు, విశ్లేషించారు.కానీ రాజకీయ విశ్లేషకులు చెప్పేది ఏమిటంటే, తమిళనాడు లో పొలిటికల్ స్పేస్ గత పదేళ్ల నుండి ఉంది, సరైన సమయం చూసుకొని , అర్బన్ ఓటర్లను నమ్ముకొని విజయ్ రాజకీయాల్లోకి వచ్చాడు , అది ఆయనకు బాగా కలిసొచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు అందుకు పూర్తిగా భిన్నం. తెలుగు దేశం పార్టీ , వైసీపీ పార్టీలకు సంస్థాగత ఓటు బ్యాంక్ 35 శాతం వరకు ఉంటుంది. కరుడుగట్టిన ఓటు బ్యాంకు అది, పవన్ కళ్యాణ్ కి ఎంత వేవ్ క్రియేట్ అయినా 20 నుండి 25 శాతం ఓటు బ్యాంక్ మాత్రమే వస్తుంది, టీడీపీ, వైసీపీ లలో ఏదో ఒక పార్టీ పూర్తిగా భూస్థాపితం అయితేనే పవన్ కళ్యాణ్ కి ఛాన్స్ ఉంటుంది, అప్పటి వరకు ఎదురు చూడక తప్పదని అంటున్నారు. 2024 ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ వేవ్ కారణంగా యూత్ ఓటర్లు కూటమి వైపు మొగ్గు చూపారు.పవన్ కళ్యాణ్ వేవ్ కారణంగా కచ్చితంగా 20 శాతం ఓటు బ్యాంక్ కూటమికి అదనంగా తోడైంది, భవిష్యత్తులో ఇలా మన ఆంధ్ర ప్రదేశ్ లో కూడా యువత మీద ఆధారపడి రాజకీయాలు వస్తాయి. అప్పుడు మాత్రమే పవన్ కళ్యాణ్ కి ఒక స్పేస్ ఏర్పడుతుందని అంటున్నారు విశ్లేషకులు. తమిళనాడు లో విజయ్ కి ఆ స్థాయి ఓటింగ్ రావడానికి కారణం , అర్బన్ ప్రాంతాల్లో ఉన్న యువత నే, అలాంటి యువత మనకు కూడా చాలామంది ఉన్నారు కానీ, అది ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేంత రేంజ్ లో కాదని అంటున్నారు. అలాంటి రోజు రావాలంటే పవన్ కళ్యాణ్ 2034 వరకు ఎదురు చూడక తప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# తమిళనాడు సీఎం మనోడే...

చిత్తూరు, మే 6, తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న విజయ్ తలపల్లి జోసెఫ్ కుటుంబం ఆంధ్రప్రదేశ్ మూలాలున్న వ్యక్తి. ఏపీ నుంచి వలస వెళ్లిన కుటుంబం. విజయ్ తాత అప్పటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో రామేశ్వరానికి వలస వెళ్లారు. అక్కడే చేపల వ్యాపారం చేస్తూ స్థిరపడి, మత్స్యకార కుటుంబానికి చెందిన మహిళను వివాహం చేసుకున్నారు. అయితే విజయ్ తాతకు అది రెండో వివాహం. వారిద్దరికి చంద్రశేఖర్ జన్మించారు. చంద్రశేఖర్ తమిళ చిత్ర పరిశ్రమలో రచయితగా మారి అక్కడ పరిచయం అయిన శోభను వివాహం చేసుకున్నారు. శోభ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వారు.ఇద్దరిదీ ప్రేమ వివాహం. వారిద్దరి సంతానమే జోసెఫ్ విజయ్.జోసెఫ్ విజయ్ తాత చిత్తూరు జిల్లా మాదిగ కుటుంబానికి చెందిన వారు. తాత వారసత్వంగా విజయ్ క్రైస్తవ మతం స్వీకరించారు. జోసెఫ్ విజయ్ గా మారారు. విజయ్ చిన్న నాటి నుంచి క్రైస్తవ మతానికి ఆకర్షితుడై ఇంటర్ చదివే రోజుల నుంచి చర్చిలకు వెళ్లి ప్రార్థనలకు హాజరయ్యేవారు. అందుకే విజయ్ ఈ ఎన్నికల్లో మతం సమానత్వం అని ప్రకటించుకుని జనం ముందుకు వెళ్లారు. దేశంలోనే విజయ్ మూడవ దళిత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చిత్ర పరిశ్రమలో ఉన్న కులవివక్షను గుర్తించిన విజయ్ పరిశ్రమలో తాను తిరుగులేని హీరోగా నిలదొక్కుకోవాలనుకున్నారు. అహర్నిశలూ శ్రమించి హీరోగా మారి.. దళపతి అయ్యారుతొలినాళ్లలో చిత్ర పరిశ్రమలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ విజయ్ వెనుదిరిగి చూడలేదు. తన కష్టాన్ని నమ్ముకున్నారు. ఎందరు అవమానించినా తన గోల్ ను మాత్రం వదలలేదు. హీరోగా మారి వరస హిట్లు కొట్టి మొత్తం 68 సినిమాల్లో నటించారు. పేర ప్రతిష్టలతో పాటు కోట్లాది రూపాయలు వెనకేసుకున్న విజయ్ తనను ఆదరించిన తమిళ ప్రజలకు ఏదో ఒకటిచేయాలని భావించారు.అందుకే ఆయన తర్వాత లక్ష్యం తమిళనాడు ముఖ్యమంత్రిగా మారడమే. అందుకు సమయం కూడా కలసి వచ్చింది. తమిళనాడులో కరుణానిధి, జయలలిత మరణం తర్వాత రాజకీయ శూన్యత ఉందని విజయ్ పసిగట్టాడు. రజనీకాంత్ వంటి సూపర్ స్టార్స్ పార్టీ పెట్టి మళ్లీ వెనక్కు తగ్గినా తాను మాత్రం ముందుకే వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

# టీడీపీలోకి కేశినేని నాని



విజయవాడ, మే 6, రాజకీయాల్లో కొందరు దురదృష్టవంతులు ఉంటారు. అప్పటివరకు గెలిచిన పార్టీలో ఉండి.. ఎన్నికల ముంగిట ఓడిపోయే పార్టీలో చేరుతుంటారు. ఇలా మూల్యం చెల్లించుకున్న నేతలు ఎంతోమంది ఉన్నారు. అటువంటి వారిలో విజయవాడ మాజీ ఎంపీ కేసినేని నాని ఒకరు. దాదాపు పది సంవత్సరాలు పాటు టిడిపి ఎంపీగా ఉన్నారు నాని. రెండోసారి గెలిచేసరికి ఆయన టిడిపి నాయకత్వంతో విభేదించారు. విజయవాడ రాజకీయాలతో తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు. అనివార్య పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూడోసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే అవమానాన్ని తట్టుకోలేక రాజకీయాలనుంచి దూరమవుతున్నట్లు ప్రకటించారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన టిడిపి నాయకత్వానికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.ట్రావెల్స్ రంగంలో కేశినేని నాని ఉండేవారు. కేశినేని ట్రావెల్స్ ద్వారా సూపరిచితులు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేయడంతో ఆ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత చంద్రబాబు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014లో టికెట్ దక్కించుకొని విజయవాడ ఎంపీ అయ్యారు కేసినేని నాని. ఐదేళ్లపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. టిడిపి నాయకత్వంతో సైతం సమన్వయం చేసుకునేవారు. అధినేత చంద్రబాబుకు దగ్గరగా ఉండేవారు. అయితే 2019లో జగన్ ప్రభంజనంలో సైతం కేసినేని నాని రెండోసారి గెలిచారు. గెలిచిన నాటి నుంచి ఆయన స్వరం మారింది. తన సొంత చరిష్మతో గెలిచినట్లు ఆయన భావించారు. ముఖ్యంగా విజయవాడలో లోకల్ పాలిటిక్స్ తో ఏకంగా అధినేత కుమారుడు లోకేష్ ను విభేదించడం ప్రారంభించారు. అలా పార్టీకి దూరమయ్యారు. అయితే ఇదే అదునుగా ఆయన తమ్ముడు చిన్ని పార్టీలో యాక్టివ్ అయి సోదరుడు నాని పై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎంపీగా గెలిచారు. దానిని తట్టుకోలేక రాజకీయాలనుంచి దూరమయ్యారు నాని.ప్రత్యేక పరిస్థితుల్లోనే కేశినేని నాని టిడిపికి దూరమయ్యారు. చంద్రబాబు విషయంలో ఆయన సానుకూలంగానే ఉండేవారు. కానీ కృష్ణ జిల్లాలో మిగతా టిడిపి నేతలతో ఆయనకు అంతగా పడేది కాదు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా విజయవాడ నగర మేయర్ టిడిపి అభ్యర్థిగా నాని కుమార్తెను ప్రకటించారు చంద్రబాబు. అయితే కొందరు కావాలనే ఓడించారని టిడిపి నేతలపై ఆయనకు కోపం ఉండేది. అటువంటి వారికి లోకేష్ ప్రోత్సాహం ఉందన్నది కేసినేని నాని లో అనుమానం. అప్పట్లో ఆయన అలా పార్టీకి దూరమయ్యారు. అయితే మరోసారి తన కుమార్తెకు విజయవాడ మేయర్ అభ్యర్థిగా ప్రకటిస్తే టిడిపిలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు నాని చంద్రబాబుకు విన్నవించినట్లు తెలుస్తోంది. ఒకవేళ చంద్రబాబు దయ తలిస్తే మాత్రం కేశినేని నాని టిడిపిలోకి ఎంట్రీ ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# కిం.. కర్తవ్యం...

# పక్క చూపులు చూస్తున్న నేతలు

గుంటూరు, మే 6, ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. ఎన్నికల ముందు వచ్చిన వారు ఎలాగోలా ఛాన్స్ దక్కించుకున్నారు. కానీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత చాలామంది నేతలు చేరారు. కానీ అటువంటి వారికి ఎటువంటి పదవులు లేవు. కూటమి ప్రభుత్వంలో సరైన గౌరవం దక్కడం లేదు. స్థానికంగాను కూటమినేతలు వారిని కలుపుకెళ్లడం లేదు. కేవలం భవిష్యత్తు రాజకీయ అవసరాలు, హామీ మేరకు మాత్రమే వారు కూటమి పార్టీల్లో చేరారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనతో తమకు పోటీకి అవకాశం దక్కుతుందని భావించి ఎక్కువమంది వైసీపీని వీడారు. అయితే ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లును కేంద్రం ఉపసంహరించుకుంది. అదే సమయంలో కూటమి పార్టీల్లో సరైన గౌరవం దక్కడం లేదు. దీంతో వైసీపీని వీడి కూటమిలో చేరిన నేతలు ఆందోళనతో ఉన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి. ఆయన రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కూడా. రాజశేఖర్ రెడ్డి తోడల్లుడు వైవి సుబ్బారెడ్డి. ఆయన బావ వరుస అవుతారు బాలినేని. అందుకే రాజశేఖర్ రెడ్డి ఆయనకు ఎనలేని ప్రాధాన్యమిచ్చారు. చిన్న వయసులోనే అసెంబ్లీ టిక్కెట్ ఇప్పించి గెలిపించుకున్నారు. మంత్రి పదవి కూడా ఇచ్చారు. ఆ తర్వాత జగన్ వెంట అడుగులు వేసిన బాలినేనికి ఎనలేని ప్రాధాన్యం దక్కుతూ వచ్చింది. కానీ చిన్న చిన్న కారణాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమైన బాలినేని పవన్ కళ్యాణ్ కు దగ్గర అయ్యారు. జనసేనలో కూడా చేరారు. ఏడాదిన్నర దాటుతున్న ఎటువంటి గుర్తింపు లేదు ఆయనకు. భవిష్యత్తులో ఒంగోలు నుంచి పోటీ చేస్తామనే పరిస్థితి కూడా లేదు. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఉండదని తేలిపోయింది. దీంతో ఏం చేయాలో బాలినేనికి పాలు పోవడం లేదుమరో మాజీ మంత్రి ఆళ్ల నాని పరిస్థితి కూడా అలానే ఉంది. ఏలూరు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఆయనకు డిప్యూటీ సీఎం ఇచ్చి మరి గౌరవించారు జగన్మోహన్ రెడ్డి. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ఆయన పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. అయితే ఆయన రాకను ఏలూరు టిడిపి క్యాడర్ వ్యతిరేకించింది. కేవలం పునర్విభజనతో ఏదో ఒక నియోజకవర్గంలో నుంచి పోటీ చేయవచ్చు అన్న ఆలోచనతోనే ఆయన టిడిపిలో చేరారు. కానీ ఇక్కడ పరిస్థితి బాగాలేదు. నియోజకవర్గాల పునర్విభజన జరిగే పని కాదు. ఆయన సైతం ఇప్పుడు డిఫెన్స్ లో పడిపోయినట్లు తెలుస్తోంది.మరోవైపు మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ పరిస్థితి కూడా అలానే ఉంది. రాజ్యసభ పదవి వదులుకొని మరి ఆయన టిడిపిలో చేరారు. నియోజకవర్గాల పునర్విభజన తో తన కుమారుడికి పోటీ చేసే అవకాశం దక్కుతుందని అంచనా వేసి ఆ నిర్ణయానికి వచ్చారు.

కానీ ఇక్కడకు వచ్చాక టిడిపి శ్రేణులు ఆయనను పట్టించుకోవడం లేదు. పైగా రేపల్లెలో అనగానే సత్యప్రసాద్ పట్టు బిగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భవిష్యత్తు భరోసా లేక సతమవుతున్నారు మోపిదేవి వెంకటరమణ. ఈ ముగ్గురు నేతలు అనవసరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిపోయామన్న బాధతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. అయితే కొద్ది రోజులు వేచి చూసి ఒక నిర్ణయానికి రావాలని భావిస్తున్నట్లు సమాచారం.

# బీజేపీకి సౌత్ చాలెంజ్

హైదరాబాద్, మే 6, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయాల్లో బీజేపీ ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన కమలదళం, ఉత్తర, ఈశాన్య భారత్‌లో తన పట్టును మరింత పటిష్టం చేసుకుంది. అయితే, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం పార్టీ ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయింది. కర్ణాటక మినహా మిగిలిన దక్షిణ భారత రాష్ట్రాల్లో బీజేపీ విస్తరణ ఇంకా ఒక సవాలుగానే మిగిలిపోయింది.తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ద్రవిడ ఆత్మగౌరవ వాదం, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వం బీజేపీ జాతీయ అజెండాకు అడ్డంకిగా మారుతున్నాయి. 'యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ సౌత్ ఏషియా' వంటి భావనలు ప్రాంతీయ ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, జాతీయ పార్టీల విస్తరణను నిరోధిస్తున్నాయి.కేరళ, తమిళనాడులో బీజేపీ అమలు చేసిన వ్యూహాలు క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పును తీసుకురాలేదు. తమిళనాడులో పార్టీ సొంతంగా ఎదగలేక అన్నాడీఎంకేపై ఆధారపడటం, కేరళలో పోలరైజేషన్ రాజకీయాల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడం వంటివి పార్టీకి ప్రతికూలంగా మారాయి.

స్థానిక సమస్యలను గుర్తించడంలో, క్షేత్రస్థాయి నేతలను ప్రోత్సహించడంలో పార్టీ చేస్తున్న పొరపాట్లు, ప్రతిపక్షాలకు కలిసొస్తున్నాయి. ఏపీలో టీడీపీతో పొత్తు వల్ల బీజేపీ కంటే ఆ ప్రాంతీయ పార్టీకే ఎక్కువ లాభం చేకూరుతోందనే విశ్లేషణలు ఉన్నాయి.దక్షిణాదిలో విస్తరించాలంటే బీజేపీ తన వ్యూహాలను క్షుణ్ణంగా సమీక్షించుకోవాలి. జాతీయ అజెండాతో పాటు, రాష్ట్రాల ప్రత్యేక సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ స్థానిక నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. కుల, ప్రాంతీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని వర్గాలను కలుపుకుపోయేలా కార్యాచరణ ఉండాలి. తమిళనాడులో 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) వంటి కొత్త శక్తుల ఆవిర్భావం, రాజకీయాల్లో వస్తున్న మార్పులను బీజేపీ గమనించాలి.

సంప్రదాయ రాజకీయ శక్తులపైనే ఆధారపడకుండా, యువతను ఆకర్షించే సరికొత్త రాజకీయ అజెండాను సిద్ధం చేసుకోవడం ద్వారా మాత్రమే దక్షిణాదిలో బీజేపీ తన కమల జెండాను రెపరెపలాడించగలదు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి




కడప మైదుకూరు మండలం మైదుకూరు బద్వేల్ జాతీయ రహదారిపై ఆటోను టిప్పర్ ఢీకొంది. సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన సంటెయ్యా కు తీవ్ర గాయాలు అయ్యాయి. మరొకరికి స్వల్ప గాయాలుఅయ్యాయి. సోమయాజుల పల్లె నుండి జీవీ సత్రం కు వెళుతుండగా ఘటన చోటు చేసుకుంది. గాయాపడిని వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తరువాత మెరుగైన చికిత్స కోసం రిమ్స్ కు పంపారు. సంటెయ్య రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# సీఎం క్యాండిట్... సిట్టింగ్ ఎంపీ...ఓటమి

గౌహతి, మే 6, (న్యూస్ పల్స్) కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రిగా భావించిన గౌరవ్ గొగోయ్.. సిట్టింగ్ ఎంపీగా ఉండి కూడా అసెంబ్లీ పోరులో పరాజయం పాలవ్వడం ఇప్పుడు అస్సాంలో హాట్ టాపిక్‌గా మారింది. . కేవలం వారసత్వంతోనే గెలవలేమని, ప్రజల మధ్య ఉండకపోతే ఎంతటి దిగ్గజాలకైనా ఓటమి తప్పదని ఈ ఫలితం నిరూపించిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న, మూడుసార్లు ఎంపీగా గెలిచిన గౌరవ్ గొగోయ్ తన సొంత ఇలాకా జోర్హాట్‌లో ఓటమి పాలవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది. మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసుడిగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన గౌరవ్.. బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో దాదాపు 22,000 ఓట్ల భారీ తేడాతో పరాజయం పాలయ్యారు. తన లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పట్టు కోల్పోవడం గమనార్హం.గౌరవ్ గొగోయ్ ఓటమికి ప్రధాన కారణం ప్రజలకు అందుబాటులో లేకపోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఆయన క్షేత్రస్థాయిలో తగినంతగా కనిపించలేదని.. కేవలం తన తండ్రి పేరు మీద, అహోం సామాజిక వర్గ సమీకరణాల మీద అతిగా ఆధార పడటం బెడిసి కొట్టిందని చెబుతున్నారు. అలాగే బీజేపీ వ్యూహాత్మకంగా గౌరవ్‌ను 'జాతీయ రాజకీయాలకు మాత్రమే సరిపోయే నేత'గా చిత్రీకరించడంలో సఫలమైందని పేర్కొంటున్నారు. స్థానిక సమస్యల కంటే ఢిల్లీ రాజకీయాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తారన్న ప్రచారం ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేసిందని వివరిస్తున్నారు.ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ ఎన్నికల్లో.. 'అభివృద్ధి వర్సెస్ అడ్డంకులు'గా మధ్య పోటీగా అభివర్ణించి ఓటర్ల మనసు గెలుచుకున్నారు. గత ఐదేళ్లలో జోర్హాట్‌లో జరిగిన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జోర్హాట్‌లో చేరిన హోలోంగపర్ పంచాయితీ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి బీజేపీకి బాగా కలిసొచ్చింది. హితేంద్రనాథ్ గోస్వామి ఎక్కడా దూకుడుగా వ్యవహరించకుండా.. గౌరవ్‌ను గౌరవిస్తూనే.. తాను లోకల్ లీడర్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పడం ఓటర్లను ఆకట్టుకుంది.కేంద్ర మంత్రి పవిత్ర మార్గరీటా జోర్హాట్‌లో మకాం వేసి క్షేత్రస్థాయిలో చేసిన కృషి గొగోయ్ ఓటమిలో కీలక పాత్ర పోషించింది. గౌరవ్ లాగే అహోం సామాజిక వర్గానికి చెందిన పవిత్ర.. నిరంతరం ప్రజల్లో ఉంటూ గొగోయ్ ఓటు బ్యాంకును చీల్చగలిగారు. దీనికి తోడు హిమంత బిశ్వ శర్మ నిర్వహించిన భారీ ర్యాలీలు, ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ ఓటమికి కారణం అయ్యాయి. యువ ఓటర్లలో అత్యధిక భాగం పోలింగ్ రోజున అందుబాటులో లేకపోవడం కూడా గౌరవ్ మెజారిటీని తగ్గించింది.

# మారిపోయిన కశ్మీరం...

శ్రీనగర్, మే 6, (న్యూస్ పల్స్) మన స్వస్థలాన్ని వదిలి వెళ్ళిపోతే ఎంత బాధ ఉంటుంది.. ఎన్నో సంవత్సరాల తర్వాత మళ్లీ మన పురిటి గడ్డకు వస్తే ఎంతటి ఆవేదన ఉంటుంది.. ఆ భావోద్వేగాన్ని మాటల్లో చెప్పలేం. అప్పట్లో సునామీ వచ్చినప్పుడు చెన్నై పరిసర ప్రాంతాల్లో ఉన్న చాలామంది బతుకు జీవుడా అనుకుంటూ ఎక్కడికో వెళ్లిపోయారు. ఆ తర్వాత సునామీ వచ్చిన రోజున గుర్తుకు తెచ్చుకొని చెన్నై వస్తుంటారు. తమ వాళ్ళు కళ్ళముందే చనిపోవడంతో.. ఆ బాధను తట్టుకోలేక.. సముద్రాన్ని చూసి విలపిస్తుంటారు. ప్రకృతి విలయం వల్ల జరిగిన నష్టాన్ని ఇప్పటికీ అక్కడి ప్రజలు మర్చిపోలేకపోతున్నారు. అటువంటిది సాటి మనుషులు దారుణానికి పాల్పడితే.. మారణ హోమానికి కారణమైతే.. వారి వల్ల ఆప్తులను కోల్పోయి.. కట్టుబట్టలతో వేరే ప్రాంతాలకు వెళ్తే.. ఆ బాధ ఎంత ఘోరంగా ఉంటుంది. ఆ బాధ ఎంత దారుణంగా ఉంటుంది. అటువంటి బాధను దశాబ్దాలుగా మోశారు కాశ్మీర్ పండిట్లు.ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. జమ్ము కాశ్మీర్లో ఎన్నికలు జరిగిన తర్వాత.. అక్కడ పరిస్థితులు మారిపోతున్నాయి. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాలేకపోయినప్పటికీ.. జమ్ము కాశ్మీర్లో ఒకప్పటి మాదిరిగా పరిస్థితి ఒకప్పటి మాదిరిగా లేదు. తాజా పరిస్థితులు అక్కడ మారిన వాతావరణాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ముఖ్యంగా కాశ్మీర్ పండిట్లు జమ్ము కాశ్మీర్ తిరిగి వస్తున్నారు. అక్కడ మూతపడిన మందిరాలను తెలుస్తున్నారు. గుడులను శుభ్రపరుస్తున్నారు. ఆలయాలను పూర్తిగా పునర్నిర్మిస్తున్నారు. దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టిస్తున్నారు. కాశ్మీర్ పండిట్లకు స్థానికంగా ఉన్న ముస్లింలు కూడా సహకరిస్తున్నారు. 19 89, 90 కాలంలో ఏ ముస్లింలు అయితే కాశ్మీరీ పండిట్లను కాశ్మీర్ నుంచి వెళ్లగొట్టారో.. వారే ఇప్పుడు కాశ్మీర్ పండిట్లకు సహకరిస్తున్నారు.ఇటీవల నార్త్ కాశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో చందిగ్రామ్ మందిరాన్ని పున ప్రతిష్టించారు.. దీనికోసం స్థానికంగా ఉన్న ముస్లింలు కాశ్మీర్ పండిట్లకు సహకరించారు.. బారా ముల్లా జిల్లాలోని కచ్వా ప్రాంతంలో వినాయకుడి ఆలయాన్ని కూడా బాగు చేశారు. ఈ ఆలయాన్ని వదిలి వెళ్ళిన తర్వాత పూర్తిగా నాశనమైపోయింది. అక్కడి అధికారులు చుట్టూ కంచె మాత్రమే నిర్మించారు. కాశ్మీర్ పండిట్లు ఆలయాన్ని పూర్తిగా పునరుద్ధరించారు. ఫలితంగా ఆలయం ఇటీవల పున ప్రారంభమైంది.ఆలయాలను పునరుద్ధరించడం మాత్రమే కాకుండా.. గతంలో ఉన్న లెక్కలను సైతం కాశ్మీరీ పండిట్లు, హిందువులు బయటికి తీస్తున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం ఆలయాల కోసం గతంలో ఉన్న 3,729 కనాల్స్ భూమిని కేటాయించినట్లు తెలుస్తోంది. గతంలో మాదిరిగా ముస్లింలు లేరు. గతంలో మాదిరిగా ప్రభుత్వాలు ఇబ్బంది పెట్టడం లేదు. మొత్తంగా చూస్తే జమ్ము కాశ్మీర్లో ఒకప్పటి వాతావరణం కనిపిస్తోంది. అందువల్లే గతంలో నిర్వహించినట్టుగానే జాతరలు,. వేడుకలు జరుపుకుంటామని కాశ్మీర్ హిందువులు, పండిట్లు పిలుపునిస్తున్నారు.. జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో ముఖ్యంగా శ్రీనగర్లోని హిందువులు ఒకప్పుడు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో కృష్ణాష్టమి, శ్రీరామనవమి, దుర్గాష్టమి వంటి వేడుకలు ఘనంగా జరుపుకుంటామని కాశ్మీరీ పండిట్లు చెబుతున్నారు.వాస్తవానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని ఇక్కడ వారు కలలో కూడా ఊహించలేదు. తాము తమ సొంత ప్రాంతాలకు వెళ్తామని కాశ్మీర్ పండిట్లు ఏమాత్రం అంచనా వేయలేదు.

లాల్ చౌక్ ప్రాంతంలో జాతీయ జెండా ఎగురుతుందని ఏ భారతీయుడు కూడా అంచనా వేయలేదు. కానీ ఇప్పుడు అవన్నీ జరుగుతున్నాయి. ఒక ముక్కలో చెప్పాలంటే జమ్ము కాశ్మీర్ లో కాషాయ జెండా రెపరెపలాడుతోంది. ఇది మార్పునకు సంకేతం. రేపటి అందమైన భవిష్యత్తుకు సజీవమైన ముఖచిత్రం.

# త్రిష మరో జయలలిత అవుతుందా...




చెన్నై, మే 6, తమిళనాడులో ఇప్పుడు సినీ నటి త్రిష హాట్ టాపిక్ గా మారారు. టీవీకే చీఫ్ విజయ్ కు దగ్గరగా ఉన్న త్రిష కూడా తమిళనాట రాజకీయ ప్రవేశం చేయనున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందులో భాగంగా విజయ్ రాజీనామా చేయనున్న తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి త్రిష పోటీ చేస్తారని, తర్వాత విజయ్ కేబినెట్ లో ఆమె కీలకమైన శాఖ ఉంటుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే దీనికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనలు రాకపోయినప్పటికీ విజయ్ విజయం తర్వాత త్రిష తమిళనాట ట్రెండింగ్ గా మారారు. విజయ్ విక్టరీ వెనక త్రిష ఉన్నారని పెద్దయెత్తున విజయ్ అభిమానులు ప్రచారం చేస్తున్నారు.టీవీకే అంటేనే త్రిష.. విజయ్ అంటూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా కనిపిస్తున్నాయి. విజయ్ తాను పోటీ చేసిన తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్.. ఈ రెండు చోట్లా విజయం సాధించారు. దీంతో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గానికి రాజీనామా చేయాలని విజయ్ నిర్ణయించారు. ఆ ఖాళీ అయ్యే స్థానంలో ఎవరు పోటీ చేస్తారనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థానంలో త్రిష పోటిచేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. గతంలో టిక్కెట్ల కేటాయింపు విషయంలోనూ టీవీకే నేతలు త్రిష ఇంటి వద్ద క్యూ కట్టినట్లు వార్తలు వచ్చాయి. దీన్ని బట్టి పార్టీలో ఆమె ప్రాధాన్యత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. మరికొందరు మాత్రం విజయ్ తండ్రి ఎస్.ఏ. చంద్రశేఖరన్ బరిలో ఉంటారని చెబుతున్నారు. విజయ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తుండగా త్రిష రాజకీయ అరంగేట్రంపై వస్తున్న వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. త్రిష విజయ్ మంత్రివర్గంలో హోంమంత్రిగా ఉంటారని కూడా వార్తలు వస్తున్నాయి. త్రిషకు అంత ప్రాధాన్యత ఇచ్చి విజయ్ కష్టాలు కొని తెచ్చుకుంటారా? లేక త్రిష కు రాజకీయాల్లో స్థానాన్ని కల్పించేందుకు మొగ్గు చూపుతారా? అన్నది త్వరలోనే తేలనుంది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై టీవీకే నేతలు ఎవరూ పెదవి విప్పడం లేదు. విజయ్ కూడా ఈ ప్రచారాన్ని ఖండించకపోవడంతో త్రిష రాజకీయాల్లోకి రావడం ఖాయమన్న వార్తలు వినిపిస్తున్నాయి. మరి త్రిష పొలిటికల్ ఎంట్రీని కాలమే నిర్ణయించాల్సి ఉంటుంది.

# 8నుంచిజూనియర్‌కాలేజీల్లో అడ్మిషన్లు

హైదరాబాద్, మే 6 (న్యూస్ పల్స్): రాష్ట్రంలో 2026 విద్యాసంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ షెడ్యూల్‌ను తెలంగా ణ ఇంటర్ బోర్డు విడుదల చేసింది. ఇంటర్ ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కాలేజీల్లో తొలి విడత అడ్మిషన్లు ఈ నెల 8 నుంచి చేపట్టనున్నారు. జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. దరఖాస్తులకు చివరి తేదీ 31 కాగా, మొదటి విడత అడ్మిషన్ల గడువు ముగింపు జూన్ 30తో ముగుస్తుంది.ఈ ఏడాది అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా 'యాంటీ అఫిడవిట్'ను సమర్పించాల్సి ఉంటుం ది. ఎప్పటిలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రవేశాల్లో రిజర్వేషన్లు పాటించాలని ఈ మేరకు ప్రిన్సిపాల్స్‌కు బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 29 శాతం, ఈడబ్ల్యూఎస్‌లకు 10 శాతం సీట్లు కేటాయిం చారు. ప్రత్యేక కళాశాలలు లేనిచోట బాలికల కోసం 33.33 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ప్రైవేట్ కాలేజీలు తప్పుడు ప్రకటనలు ఇవ్వకూడదని, సీట్ల వివరాలు ప్రతిరోజూ నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులు బోర్డు గుర్తింపు పొందిన అఫిలియేటెడ్ కాలేజీల్లోనే చేరాలని, ఆ జాబితా బోర్డు వెబ్‌సైట్‌లో ఉందన్నారు. ఒక్కోసెక్షన్‌లో గరిష్ఠంగా 88 మంది విద్యార్థులకే అనుమతినిచ్చారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు.

# హైడ్రా చుట్టూ రాజకీయం




హైదరాబాద్, మే 6, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైడ్రా ను ఆయుధంగా చేసుకుని సీట్లు సాధించాలనుకుంటున్నారు. హైదరాబాద్ లాంటి చోట్ల మరోసారి దాదాపు క్లీన్ స్వీప్ చేయాలన్న ఉద్దేశ్యం కేసీఆర్ లో కనిపిస్తున్నట్లుంది. గత ఎన్నికల్లోనే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అత్యధిక స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. కాంగ్రెస్, బీజేపీలను వెనక్కు నెట్టింది. మిగిలిన జిల్లాల్లో చతికల పడిన కారు పార్టీ గత ఎన్నికల్లో హైదరాబాద్ లో వచ్చిన స్థానాలతోనే అత్యధికంగా గెలుచుకుని ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. కాంగ్రెస్ కు హైదరాబాద్ లో జనరల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాలేదు. తర్వాత జరిగిన రెండు ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తుంది. ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి, మూసీ సుందరీకరణ కోసం అనేక ఆక్రమణలను తొలగిస్తుంది. పేదల నుంచి పెద్దల వరకూ ఎవరినీ వదిలిపెట్టకుండా ఆక్రమణలను గత ఒకటిన్నర సంవత్సరం నుంచి తొలగిస్తుంది. ఇందుకోసం ప్రత్యేకంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీని ఏర్పాటు చేసి దానికి ఐపీఎస్ అధికారి రంగనాథ్ ను నియమించింది. గత కొంత కాలంగా వేల కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంది. ఆక్రమణలను తొలగిస్తుంది.దీంతో హైడ్రా అంటేనే పేదలతో పాటు కొన్ని వర్గాల వారు, ఆక్రమణదారులు, చిరు దుకాణాల యజమానులు హడలి పోతున్నారు. అందుకే కేసీఆర్ తాను అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలి సంతకాన్ని హైడ్రాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జగిత్యాల సభలోనే కేసీఆర్ చేసిన ఈ ప్రకటన బీఆర్ఎస్ కు హైదరాబాద్ నగరంలో ఊపు తెస్తుందని భావిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా పట్ల కొందరు అనుకూలంగా కూడా ఉన్నారు. ఆక్రమణలను తొలగించడం, పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవడం తో కొన్ని కాలనీల ప్రజలు హ్యాపీగా ఉన్నారు. మరి హైడ్రా రద్దు తొలి సంతకం కేసీఆర్ కు ఎన్ని సీట్లు తెచ్చిపెడుతుందన్నది చూడాలి. మరో వైపు మహానగరంలో 22 నెలలుగా హైడ్రా చేపట్టిన కూల్చివేతలకు సంబంధించి అనేక మంది పేర్లను ప్రకటించింది. కానీ మంగళవారం జరిగిన కూల్చివేతల్లో మాత్రం భిన్న వైఖరి కనిపించింది. కేవలం గంటల వ్యవధిలోనే పొంతనలేని ప్రకటనలు విడుదల చేసింది. సాక్షాత్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ పేరును మొదటి ప్రకటనలో వెల్లడించి..ఆ వెంటనే ఆ కంపెనీ తరపున ఉన్న వివరణను హైడ్రా అధికారిక వ్యాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారు. అసలు ఆ క్రషర్‌కు రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధంలేదని నిరూపించే బాధ్యతను భుజాన వేసుకున్నారు. మరి.. ఇదే వైఖరి ఇతరులపై ఎందుకు ఉండదు? పైగా మంగళవారం హైడ్రా కూల్చిన క్రషర్లపై రెండు పర్యాయాలు ప్రకటనలు విడుదల చేసింది. ఇందులో పలు ప్రభుత్వ శాఖల ఫిర్యాదుల మేరకే తాము ఈ కూల్చివేతలు చేపట్టినట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ చెప్పే వివరణ సమంజసమైతే అసలు ఆయా శాఖలు ఇచ్చిన ఫిర్యాదులో ఏముందనే వివరాలను మొదటి ప్రకటిస్తామని చెప్పిన హైడ్రా ఆపై గోప్యత పాటించడమంటేనే 'దాల్‌మే కుచ్ కాలాహై!' అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# ఖమ్మం జిల్లాకు మహర్దశ

ఖమ్మం, మే 6, ఖమ్మం జిల్లాకు మహర్దశ పట్టనుంది. రూ.92.76 కోట్ల అంచనాతో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో రఘునాథపాలెం వద్ద 21.20 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో ఫ్లడ్‌లైట్ల క్రికెట్ స్టేడియం, ఇండోర్ హాల్స్, స్విమ్మింగ్ పూల్ వంటి వసతులు ఉంటాయి. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిట శ్రీహరి ఆమోదంతో ఈ ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇది పూర్తయితే హైదరాబాద్ తర్వాత ఖమ్మం అతిపెద్ద క్రీడా కేంద్రంగా అవతరించనుంది.అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తోంది. క్రీడలకు పెద్ద పీట వేస్తూ.. వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా.. ఖమ్మం జిల్లాలో అంతర్జాతీయ హంగులతో కూడిన భారీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో రూ.92.76 కోట్ల వ్యయంతో కూడిన సమగ్ర నివేదికను రూపొందించారు.ఖమ్మం శివార్లలోని రఘునాథపాలెం పరిధిలో నాగ్‌పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేను ఆనుకుని ఉన్న 21.20 ఎకరాల స్థలాన్ని ఈ స్పోర్ట్స్ హబ్ కోసం గుర్తించారు. ఈ కాంప్లెక్స్‌లో ప్రధాన ఆకర్షణగా రూ.15 కోట్లతో ఫ్లడ్‌లైట్లతో కూడిన క్రికెట్ స్టేడియంను నిర్మించనున్నారు. దీనివల్ల రాత్రివేళల్లోనూ డే-నైట్ మ్యాచ్‌లు నిర్వహించుకునే వీలు కలుగుతుంది. అంతేకాకుండా క్రీడాకారుల సౌకర్యార్థం అత్యాధునిక హాస్టల్ భవనం, జిమ్, గెస్ట్ హౌస్‌లను కూడా ప్రతిపాదించారు.కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా, ఒలింపిక్ క్రీడలను ప్రోత్సహించేలా షూటింగ్ హాల్, ఆర్చరీ షెడ్, బాస్కెట్‌బాల్, వూషూ, బాక్సింగ్ హాల్స్ ఏర్పాటు చేయనున్నారు. బహుళ ప్రయోజన ఇండోర్ హాల్‌లో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించవచ్చు. స్విమ్మింగ్ పూల్, ఫుట్‌బాల్ గ్రౌండ్, ఇండోర్, ఔట్‌డోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ ఈ కాంప్లెక్స్ ప్రత్యేకతలు. పర్యావరణ హితంగా ఉండేలా ఇక్కడ సౌర విద్యుత్ ప్లాంట్‌ను కూడా ప్రతిపాదించడం విశేషం.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం బలోపేతం అవుతుండగా.. అదే గ్రామీణ యువతకు క్రీడల్లో రాణించే అవకాశం కల్పించడమే ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లక్ష్యం. జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిట శ్రీహరితో మంత్రి తుమ్మల ఇప్పటికే చర్చలు జరిపారు. ఈ ప్రతిపాదనలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ నుంచి త్వరలో అధికారిక ఆమోదం లభించనుంది.ఈ ప్రాజెక్టు సాకారమైతే హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరం రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా కేంద్రంగా మారుతుంది. జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా నిలవడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు, యువత ఉపాధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయి. ప్రస్తుతం ఉన్న సర్దార్ పటేల్ స్టేడియంపై రద్దీ తగ్గి, క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ లభిస్తుంది. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పీఆర్ ఈఈ మహేశ్ బాబు తెలిపారు.

# తెలంగాణలో కమల వికాసం సాధ్యమేనా

హైదరాబాద్, మే 5,పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయ యవనికపై కొత్త చర్చకు తెరలేపాయి. ఆ రాష్ట్రంలో ఒక సామాన్య మహిళ సాధించిన విజయం సృష్టించిన ప్రకంపనలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తున్నాయి. ఒక యుద్ధం ముగియగానే మరో యుద్ధానికి సన్నద్ధమవ్వడం రాజకీయ వ్యూహకర్తల నైజం. ఈ క్రమంలోనే అందరి చూపు ఇప్పుడు దక్షిణ భారతం వైపు, ముఖ్యంగా భాగ్యనగర వేదికగా సాగుతున్న పరిణామాల వైపు మళ్లింది. అగ్రరాజకీయ పీఠంపై కన్నేసిన ఒక జాతీయ పార్టీ, తన తదుపరి లక్ష్యాన్ని అత్యంత స్పష్టంగా ప్రకటించడంతో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికారం చేపట్టిన పార్టీలు ఒకవైపు, కోల్పోయిన వైభవాన్ని వెతుక్కునే శక్తులు మరోవైపు.. వెరసి తెలంగాణ గడ్డ ఇప్పుడు రాజకీయ సమీకరణాలకు అడ్డాగా మారింది. బీజేపీ పశ్చిమ బెంగాల్ విజయ ఉత్సాహంతో ఉన్న బీజేపీ, ఇప్పుడు తన నెక్స్ట్ టార్గెట్ ను ఫిక్స్ చేస్తూ ఒక ట్వీట్ చేసింది. తదుపరి లక్ష్యం తెలంగాణే అని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ కావడమే కాకుండా, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. బెంగాల్ తరహా వ్యూహాలను ఇక్కడ కూడా అమలు చేయాలని, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర నాయకత్వానికి అగ్రనాయకత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దక్షిణాదిలో కర్ణాటక తర్వాత పటిష్టమైన పట్టు సాధించేందుకు తెలంగాణను సరైన వేదికగా కమలం పార్టీ భావిస్తోంది.. తెలంగాణలో బీజేపీకి కేడర్ పరంగా ఎంతో బలం ఉంది. గత రెండు అసెంబ్లీకి జరిగిన పోలింగ్ ను పరిశీలిస్తే ఓట్ షేరింగ్ శాతం పెరుగుతూ వస్తోంది. అయినప్పటికీ, నాయకత్వ స్థాయిలో కొన్ని లోపాలు ఉన్నాయని పార్టీ అంతర్గత విశ్లేషణలో తేలింది. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు పోరాడటానికి సిద్ధంగా ఉన్నా, నడిపించే విషయంలో అగ్ర నాయకత్వం ఆశించిన స్థాయిలో దూకుడు ప్రదర్శించడం లేదని భావిస్తున్నారు. ముఖ్యంగా నాయకుల మధ్య ఐక్యత, సమన్వయ లోపం వంటివి పార్టీ ఎదుగుదలకు అడ్డంకిగా మారాయి. పార్టీలోని లోపాలపై కార్యకర్తలు బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర అగ్ర నాయకత్వంలో ఐక్యత పెరగాలని, అప్పుడే అధికార పార్టీలను ఢీకొనడం సాధ్యమవుతుందని కేడర్ గట్టిగా నమ్ముతోంది. కాంగ్రెస్ బలం తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు బీజేపీకి సవాల్‌గా మారాయి. ఇటీవల జరిగిన జగిత్యాల సభ, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేసీఆర్ చేసిన ప్రసంగం ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఊపు తీసుకొచ్చింది. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న అనుభవం, క్షేత్ర స్థాయిలో పట్టు బీఆర్ఎస్‌కు బలం పెంచుతున్నాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల సహజంగానే ఆ పార్టీకి పాలనాపరమైన అనుకూలత ఉంది. ఈ రెండు బలమైన శక్తులను ఒకేసారి ఎదుర్కోవాలంటే కేవలం మాటలతో సరిపోదని, వ్యూహాత్మకమైన అడుగులు వేయాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కార్యకర్తల ఆకాంక్ష.. రాష్ట్ర నాయకత్వ పరిస్థితి అలా ఉండగా.. సాధారణ కార్యకర్తలు పార్టీ నుంచి తీవ్రమైన పోరాటాన్ని కోరుకుంటున్నారు. ప్రత్యర్థి పార్టీలు దూకుడుగా వెళ్తున్న తరుణంలో, బీజేపీ కూడా అంతే వేగంగా ప్రజల్లోకి వెళ్లాలని ఆశిస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు, ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వంటి కార్యక్రమాల ద్వారానే ఉనికిని చాటుకోవచ్చని భావిస్తున్నారు. బెంగాల్‌లో సామాన్యుల నుంచి నాయకులను తయారు చేసినట్లే, ఇక్కడ కూడా స్థానిక సమస్యలపై స్పందించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో కమలనాథుల వ్యూహం? తెలంగాణను గెలుచుకోవాలనే లక్ష్యం గొప్పదే అయినా, ఎంత వరకు సాధ్యమవుతుందనేది వారి వ్యూహాలపై ఆధారపడి ఉంటుంది. ఇతర పార్టీల నుంచి బలమైన నాయకులను ఆహ్వానించడం, క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలను మరింత బలోపేతం చేయడం వంటి పద్ధతులతో పాటు, తెలంగాణ సెంటిమెంట్‌ను ఎలా డీల్ చేస్తారనేది ఆసక్తికరం. ఏది ఏమైనా, 'టార్గెట్ తెలంగాణ' అనే నినాదంతో బీజేపీ యుద్ధం ప్రకటించింది. మరి త్రిముఖ పోరులో కమలం ఏ మేరకు ప్రభావం చూపుతుందో కాలమే నిర్ణయించాలి.

# హైదరాబాద్ ఓటూ సెకండ్ ఫేజ్ విస్తరణ

హైదరాబాద్, మే 6, హైదరాబాద్ ఎంఎంటీఎస్ సేవలను మరింత చేరువ చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే రెడీ అయింది. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ క్వార్టర్స్ వద్ద మూడు కొత్త స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి రైల్వే బోర్డుకు పంపింది. ఘట్‌కేసర్– సనత్‌నగర్ సెక్షన్‌లో ఈ స్టేషన్లు రావడం వల్ల శివారు ప్రాంతాల ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. త్వరలోనే వీటికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో భాగంగా ఓటూ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను పరిగణనలోకి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే కొత్తగా మూడు స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ క్వార్టర్స్ సమీపంలో ఈ స్టేషన్లను నిర్మించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాల నివేదికను రైల్వే బోర్డుకు సమర్పించింది.ఘట్‌కేసర్ నుంచి సనత్‌నగర్ మధ్య ఎంఎంటీఎస్ రెండో దశ రైళ్ల రాకపోకలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఈ మార్గంలో కొత్త స్టేషన్ల అవసరం పెరిగింది. వాస్తవానికి పదేళ్ల క్రితమే ఈ సెక్షన్‌లో ఆరు స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని ప్రణాళికలు రూపొందించారు. అల్వాల్ లయోలా కాలేజీ వద్ద స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. దీనిపై స్పందించిన డివిజనల్ రైల్వే మేనేజర్ బృందం ఇటీవల సంబంధిత లెవల్ క్రాసింగ్‌ను సందర్శించి, స్టేషన్ నిర్మాణానికి ఉన్న సాంకేతిక అవకాశాలను పరిశీలించి నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపారు.

రైల్వే నిబంధనల ప్రకారం సబర్బన్ ప్రాంతాల్లో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండాలి. అయితే చర్లపల్లి నుంచి నేరేడ్‌మెట్ వరకు ప్రస్తుతం ఒక్క స్టేషన్ కూడా లేదు. దీనివల్ల మల్కాజిగిరి చుట్టుపక్కల నివసించే వేలాది మంది ప్రయాణికులు చర్లపల్లి లేదా నిజామాబాద్ మార్గంలో వెళ్లే రైళ్లను ఎక్కాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో కొత్త స్టేషన్ నిర్మిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని కాలనీవాసులకు ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి.మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ పరిసరాల్లో దాదాపు 2 వేలకు పైగా గృహాలు ఉన్నాయి. రైల్వే ఉద్యోగుల కుటుంబాలతో పాటు చుట్టుపక్కల ప్రైవేట్ కాలనీల ప్రజలకు ఈ ప్రాంతంలో స్టేషన్ లేకపోవడం పెద్ద లోటుగా మారింది. ఇక్కడ కొత్త స్టేషన్ నిర్మిస్తే వేలాది మందికి నేరుగా నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం దక్కుతుంది. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఎంఎంటీఎస్ రెండో దశ పనుల కోసం తన వంతు నిధులను విడుదల చేస్తూ ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్, శివారు ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ మూడు కొత్త స్టేషన్లు పూర్తయితే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అత్యంత చౌకైన, వేగవంతమైన రవాణా మార్గం అందుబాటులోకి వస్తుంది. రైల్వే బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

లోయోలా కాలేజీ స్టేషన్:

ఘట్‌కేసర్ ? సనత్‌నగర్ మధ్య ఎంఎంటీఎస్ రైళ్ల రాకపోకలు పెరగడంతో ఇక్కడ కొత్త స్టేషన్ అవసరం ఏర్పడింది. పదేళ్ల క్రితమే ఈ సెక్షన్‌లో ఆరు కొత్త స్టేషన్లు నిర్మించాలని ప్రణాళికలు ఉన్నప్పటికీ, ప్రయాణికుల సంఘాల విజ్ఞప్తి మేరకు అధికారులు ఇటీవల లెవల్ క్రాసింగ్‌ను సందర్శించి నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపారు.

ఆనంద్‌బాగ్‌లో స్టేషన్..

నిబంధనల ప్రకారం సబర్బన్ ప్రాంతంలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండాలి. ప్రస్తుతం చర్లపల్లి నుండి నేరేడ్‌మెట్ వరకు ఒక్క స్టేషన్ కూడా లేదు. మల్కాజిగిరి నివాసితులు రైలు ఎక్కాలంటే నేరేడ్‌మెట్ లేదా చర్లపల్లి వెళ్లాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో స్టేషన్ ఏర్పాటైతే ఈ కష్టాలు తప్పుతాయి.

మౌలాలీ క్వార్టర్స్ సమీపంలో..

మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ వద్ద సుమారు 2 వేల నివాసాలు ఉన్నాయి. ఇక్కడ కొత్త స్టేషన్ నిర్మిస్తే, అక్కడి నివాసితులందరికీ ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

# కవితకు తమిళ ఎలక్షన్స్ బూస్ట్...



హైదరాబాద్, మే 6, తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని పార్టీ కేవలం రెండేళ్లలోనే అధికారం చేపట్టడం చర్చనీయాంశమైంది. ఈ విజయం తెలంగాణలో సొంత పార్టీ పెట్టిన కల్వకుంట్ల కవితకు పెద్ద ఊరటనిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రక్షణ సేన పేరుతో కవిత పార్టీ పెట్టగా.. కొత్త పార్టీల మనుగడ కష్టమన్న విమర్శలకు విజయ్ విజయం ఒక సమాధానంగా నిలిచిందని అంటున్నారు. 2028 ఎన్నికల నాటికి విజయ్ బాటలో కవిత కూడా తెలంగాణలో చక్రం తిప్పుతారని ఆమె అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కజగం' సృష్టించిన ప్రభంజనం ద్రావిడ రాజకీయాల ముఖచిత్రాన్నే మార్చివేసింది. దశాబ్దాలుగా డీఎంకే, ఏఐఏడీఎంకేలు అధికారాన్ని పంచుకుంటుండగా.. ఆ పార్టీలకు విజయ్ గట్టి షాక్ ఇచ్చారు. తాజా ట్రెండ్స్ ప్రకారం ఒంటరిగా వందకు పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ.. మ్యాజిక్ ఫిగర్ 118కి చేరువలో ఉంది. 2024 ఫిబ్రవరిలో పార్టీ స్థాపించిన కేవలం రెండేళ్ల వ్యవధిలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకోబోతుండటం ప్రస్తుత రాజకీయాల్లోనే ఒక అద్భుతం.అయితే.. ఈ 'విజయ్ విక్టరీ' ప్రభావం ఇప్పుడు తెలంగాణపై ముఖ్యంగా కల్వకుంట్ల కవిత స్థాపించిన కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సమితి' (ఖీూ)పై స్పష్టంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తన తండ్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతో విభేదించిన కవిత తెలంగాణ రక్షణ సేన పేరుతో ఏప్రిల్ 25న కొత్త పార్టీని ప్రకటించారు. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను వదిలేసిందని.. జాతీయ రాజకీయాల మోజులో రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిందని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత పేరును తిరిగి తెరపైకి తెస్తూ.. తెలంగాణ అస్థిత్వమే తన ఎజెండా అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె 'పాంచజన్యం' పేరుతో ఒక ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేస్తూ.. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే ప్రణాళికను ప్రకటించారు. 'అమ్మ'గా రాష్ట్రంలో పాలన అందిస్తానని చెప్పుకొచ్చారు.అయితే కవిత కొత్త పార్టీపై ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఇలాంటి పార్టీలు ఎన్నో వస్తాయి, పోతాయి.. ఇప్పుడున్న రాజకీయ వాతావరణంలో కొత్త పార్టీలకు మనుగడ కష్టం' అని కాంగ్రెస్, బీజేపీ నేతలు కొట్టిపారేస్తున్నారు. దీనికి సమాధానంగా కవిత.. నాటి ఎన్టీఆర్ 9 నెలల్లోనే అధికారం సాధించిన ఉదాహరణను ప్రస్తావించగా.. విమర్శకులు 'అప్పటి కాలం వేరు.. ఇప్పటి కాలం వేరు' అని కౌంటర్ ఇస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలోనే తమిళనాడులో విజయ్ సాధించిన విజయం కవితకు ఒక గొప్ప 'పొలిటికల్ బూస్ట్'గా మారింది. సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్స్ మాత్రమే ఉన్న సెలబ్రిటీలు రాజకీయాల్లో నెగ్గరన్న వాదనను విజయ్ పటాపంచలు చేశారు. కేవలం రెండేళ్లలో తమిళనాడు వంటి రాష్ట్రంలో ఒక కొత్త పార్టీని అధికారంలోకి తీసుకురావటం కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.విజయ్ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకొని కవిత తన కార్యాచరణను మరింత వేగవంతం చేస్తుందని ఆ పార్టీ నేతలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. ఈలోపు గ్రామ గ్రామాన 'పాంచజన్యం' ప్రణాళికను తీసుకెళ్లి ప్రజల నాడి పట్టుకుంటారని అంటున్నారు. తమిళనాడులో విజయ్ ఎలాగైతే రెండేళ్లలోనే అద్భుతం చేశారో.. తెలంగాణలో కవిత నేతృత్వంలో టీఆర్ఎస్ అదే రీతిలో అధికారం చేపడుతుందని తెలంగాణ రక్షణ సమితి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తమిళనాడు రాజకీయాలు వేరని.. అక్కడి పరిస్థితులు వేరని.. విజయ్‌కు ఉన్న ఇమేజ్ వేరని.. అలాంటి సినారియో తెలంగాణలో వర్కౌట్ అవుతుందా..? అంటే అవ్వకపోవచ్చునని మరికొందరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# ఇక కాంగ్రెస్ దూకుడు...

హైదరాబాద్, మే 6, తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ, పరిపాలనా వ్యూహాలకు పదును పెడుతోంది. కేవలం ప్రభుత్వం నడపడమే కాకుండా, పార్టీని సంస్థాగతంగా అజేయమైన శక్తిగా మార్చేందుకు మల్టీ-లెవల్ స్ట్రాటజీని అమలు చేస్తోంది. అటు ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగం, ఇటు పార్టీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమన్వయం.. ఈ రెండింటి కలయికతో కాంగ్రెస్ ఇప్పుడు రాష్ట్రంలో యాక్టివ్ మోడ్ లోకి వచ్చింది.కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు సంస్థాగత లోపం. దీన్ని అధిగమించడానికి జిల్లా స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కమిటీల పునర్వ్యవస్థీకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. కేవలం నాయకులకే పరిమితం కాకుండా, ప్రతి బూత్ పరిధిలో కార్యకర్తలకు స్పష్టమైన బాధ్యతలు అప్పగిస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఇప్పటికే రాష్ట్రంలోని సగానికి పైగా జిల్లాల్లో పర్యటించి, గ్రౌండ్ లెవల్ పరిస్థితిని సమీక్షించారు. నాయకుల మధ్య సమన్వయం లోపించకుండా నేరుగా ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాజకీయ పునాదులను పటిష్ఠం చేసుకోవడంలో భాగంగా సామాజిక వ్యూహాన్ని కాంగ్రెస్ ప్రధానంగా నమ్ముకుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పార్టీ పదవుల్లోనూ, ప్రభుత్వ ప్రాధాన్యతల్లోనూ పెద్దపీట వేయడం ద్వారా ఆయా వర్గాలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. నియోజకవర్గాల వారీగా ఉన్న స్థానిక నాయకులతో నేరుగా చర్చలు జరపడం, వారి సమస్యలను పరిష్కరించి పార్టీలో భాగస్వాములను చేయడం ద్వారా ఇంక్లూజివ్ పాలిటిక్స్ కు తెరలేపింది.ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్తేనే పార్టీకి మైలేజీ వస్తుందని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికార యంత్రాంగంపై పట్టు బిగిస్తున్నారు. ప్రతి పథకానికి ఒక నిర్దిష్టమైన గడువు విధించి, అమలులో జాప్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శాఖల వారీగా సీఎం నిర్వహిస్తున్న సమీక్షలు అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతున్నాయి. పార్టీ కార్యకర్తల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను ప్రభుత్వం స్వీకరించేలా ఒక పటిష్ఠమైన సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో ఉన్న లబ్ధిదారుల ఇబ్బందులు నేరుగా ప్రభుత్వం దృష్టికి వెళ్తున్నాయి.ఇప్పటివరకు ప్రతిపక్షాల విమర్శలపై కొంత నెమ్మదిగా స్పందించిన కాంగ్రెస్, ఇప్పుడు తన కమ్యూనికేషన్ స్ట్రాటజీని మార్చుకుంది. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను కేవలం మాటలతో కాకుండా గణాంకాలతో, వాస్తవాలతో తిప్పికొట్టేలా వ్యూహరచన చేస్తోంది. ప్రభుత్వ విజయాలను, సంక్షేమ పథకాల ఫలాలను మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ప్రత్యేక విభాగాన్ని యాక్టివేట్ చేసింది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కేవలం ఒక రాజకీయ పార్టీలా కాకుండా, ఒక పక్కా ప్లానింగ్ ఉన్న వ్యవస్థలా కదులుతోంది. అటు సంస్థాగత నిర్మాణం, ఇటు ప్రభుత్వ పనితీరును సమన్వయం చేసుకుంటూ.. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

# బ్యూటీ విత్ బ్రెయిన్స్' అనిపించుకోవడమే నా లక్ష్యం

## – "ఓ4ఓ" మూవీ హీరోయిన్ జో శర్మ



ఇండియన్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన మూవీ "ఓ4ఓ (మోటివ్ ఫర్ మర్డర్)". అమెరికన్ నటి జో శర్మ ప్రధాన పాత్రలో, దర్శకుడు మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ ఓ4ఓ (ఓనీబితిలవ ఈనీతీ ఓబీతీటవతీ) చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఖఎఖీ ఎనినీలీ ఖతిఇబిబీతీవబ ద్వారా విడుదలవుతున్న ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఈ మూవీలో ప్రధాన పాత్రలో నటించిన అమెరికన్ నటి జో శర్మ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. సినిమా గురించి, తన కెరీర్ గురించి ఈ భామ చెప్పిన విశేషాలు ఇవి..

ప్రశ్న: మీ గురించి, మీ అప్‌కమింగ్ మూవీ గురించి చెప్పండి

జో శర్మ: అందరికీ నమస్కారం. నా పేరు జో శర్మ. నేను శాన్ ఫ్రాన్సిస్కో (అమెరికా) నుంచి వచ్చాను. ఎనీశ్రీశ్రీఎలినీనీట, బాలీవుడ్ తరహాలో వస్తున్న నా డెబ్యూ మూవీ "ఓ4ఓ (మోటివ్ ఫర్ మర్డర్)". ఈ సినిమా తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో విడుదలవుతోంది. మోహన్ వడ్లపట్ల గారు ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో నా పాత్ర పేరు 'రాధ', నేను ఒక క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌గా కనిపిస్తాను.

ప్రశ్న: అమెరికా నుంచి వచ్చి ఇక్కడ సినిమా చేయడానికి మీకు ఉన్న అనుభవం ఏంటి?

జో శర్మ: నేను అమెరికాలో థియేటర్ ఆర్టిస్ట్‌ని, నాకంటూ ఒక థియేటర్ ప్రొడక్షన్ కంపెనీ కూడా ఉంది. మోహన్ గారి దగ్గర మూడేళ్లు శిక్షణ తీసుకున్నాను. ఈ సినిమాకి మోహన్ గారు, రాహుల్ అడవల గారితో కలిసి నేను కో-రైటర్‌గా కూడా పనిచేశాను. కథా చర్చల్లో పాల్గొనడం వల్ల నా పాత్రను చాలా బలంగా డిజైన్ చేసుకున్నాను.

ప్రశ్న: రిలీజ్‌కు ముందే ఈ సినిమాకి చాలా అవార్డులు వచ్చినట్లున్నాయి, ఆ విశేషాలు?

జో శర్మ: అవును, సినిమా ఇంకా రిలీజ్ కాకముందే మాకు 15 ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులు వచ్చాయి. లాస్ ఏంజెల్స్ ఫిలిం ఫెస్టివల్ నుంచి బెస్ట్ ఫిలిం, లండన్ ఫిలిం ఫెస్టివల్ నుంచి బెస్ట్ డైరెక్టర్, న్యూయార్క్ ఫిలిం ఫెస్టివల్ నుంచి బెస్ట్ యాక్ట్రెస్, హాలీవుడ్, శాంటా మోనికా తదితర ఫిలిం ఫెస్టివల్స్‌లో ఉత్తమ నటిగా నాకు, ఉత్తమ దర్శకుడిగా మోహన్ గారికి అవార్డులు వచ్చాయి. ముఖ్యంగా ప్రతిష్టాత్మక 'కేన్స్' (అజీనినివబ) ఫిల్మ్ ఫెస్టివల్‌లో మా సినిమా గ్లోబల్ ప్రీమియర్ వేశారు. అక్కడ తెలుగు సినిమాను సబ్-టైటిల్స్‌తో చూసిన విదేశీయులు కూడా ఆశ్చర్యపోయి స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. అది మాకు దక్కిన చాలా గొప్ప గౌరవం. అక్కడ మా సినిమాకు వచ్చిన స్పందన ఎంతో ఆత్మవిశ్వాసం కలిగింది.

ప్రశ్న: ఈ సినిమా కథలో ఉన్న ప్రధానమైన సస్పెన్స్ లేదా కొత్తదనం ఏమిటి?

జో శర్మ: ఇది ఒక మర్డర్ మిస్టరీ థ్రిల్లర్. ఇందులో ఒక సీరియల్ కిల్లర్ ఉంటాడు. అతను హత్యలు చేసిన తర్వాత, ఆ మృతదేహాలను రాజా రవివర్మ, పికాసో లాంటి గొప్ప పెయింటర్ల పెయింటింగ్స్ (కళాఖండాల) తరహాలో డెకరేట్ చేస్తాడు. ఇలాంటి కాన్సెప్ట్ ప్రపంచంలోనే ఎక్కడా రాలేదు. ప్రతి సీన్ చాలా గ్రిప్పింగ్‌గా, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా సాగుతుంది. సినిమాలో హీరోగా ఏసీపీ కృష్ణ పాత్ర ఉంటుంది. విడుదల రోజు ఈ సినిమాలో విలన్ ఎవరో చెబితే లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించాము.

ప్రశ్న: ఈ చిత్ర నిర్మాణం గురించి?

జో శర్మ: ఈ చిత్రాన్ని మోహన్ మీడియా క్రియేషన్స్ మరియు మెక్ క్వీన్ గ్రూప్ అమెరికా వారు సంయుక్తంగా నిర్మించారు. ఒక లక్ష డాలర్ల బడ్జెట్ స్థాయికి చేరుకుని, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. షూటింగ్ అంతా దాదాపు హైదరాబాద్‌లోనే జరిగింది. సంగీతం చెన్నైకి చెందిన వసంత్ ఇసైపట్టాయ్ అందించారు.

ప్రశ్న: మీ నేపథ్యం ఏంటి? మీకు తెలుగు ఎలా వస్తుంది?

జో శర్మ: నేను పుట్టింది హైదరాబాద్‌లోనే. కానీ పెరిగింది నాగ్‌పూర్, ముంబైలో. అందుకే నాకు తెలుగుతో పాటు మరాఠీ, హిందీ బాగా వస్తాయి. మా అమ్మానాన్నలది విజయవాడ, గుంటూరు ప్రాంతాలు.

ప్రశ్న: టాలీవుడ్‌లో మీకు ఇష్టమైన హీరోలు ఎవరు? భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటున్నారు?

జో శర్మ: నాకు చిరంజీవి గారు, బాలకృష్ణ గారు, నాగార్జున గారు, వెంకటేష్ గారు అంటే చాలా ఇష్టం. ఇక ప్రభాస్ గారు 'బాహుబలి'తో టాలీవుడ్ ఇమేజ్‌ని మార్చేశారు. రామ్ చరణ్ గారు, అల్లు అర్జున్ గారు, మహేష్ బాబు గారు అందరూ ఇష్టమే. జూనియర్ ఎన్టీఆర్ గారి డైలాగ్ డెలివరీ, యాక్టింగ్ అంటే చాలా ఇష్టం. నాకు డ్యాన్స్ అండ్ యాక్టింగ్ అంటే ప్రాణం కాబట్టి, రాబోయే సినిమాల్లో మంచి గ్లామర్ అండ్ యాక్షన్ రోల్స్ చేయాలని ఉంది.

ప్రశ్న: మీ టైటిల్ కి అర్థం ఏమిటి? ప్రేక్షకులకి ఏం చెప్పాలనుకుంటున్నారు?

జో శర్మ: ఓ4ఓ అంటే "మోటివ్ ఫర్ మర్డర్" (ఓనీబితిలవ ఈనీతీ ఓబీతీటవతీ). ఈ హత్యల వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి అనేది అసలు పాయింట్. ఈ టైటిల్‌కే అందరూ కనెక్ట్ అవుతున్నారు. ఈ చిత్రం ప్రతి ఒక్కరికీ ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది. నన్ను, మా టీమ్ అందరినీ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. బ్యూటీ విత్ బ్రెయిన్స్ అనిపించుకోవడమే నా లక్ష్యం.

# 'పెద్ది' కథ విన్న తర్వాత 20 నిమిషాల పాటు మనిషిని కాలేకపోయాను :

## ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే చార్ట్ బస్టర్ పాటలు, అద్భుతమైన గ్లింప్స్ తో సినిమాపై అంచనాలు భారీ స్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

డైరెక్టర్ బుచ్చిబాబు గారు ఈ కథ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?

-నా పదేళ్ల కెరీర్‌లో ఒక కథకి ఇంతలా ఎక్సైట్ అవ్వడం ఇదే ఫస్ట్ టైం. డైరెక్టర్ గారు కథ చెప్పిన తర్వాత ఒక 20 నిమిషాల పాటు నేను మనిషిని కాలేకపోయాను. అంతలా కదిలించింది. కథలోనే ఇంత బలం ఉంది కాబట్టి ప్రొడక్షన్ డిజైన్ పరంగా అన్ని విషయాల్లో చాలా కేర్ తీసుకోవాలని అప్పుడే డిసైడ్ అయ్యాను.

ఇది పీరియడ్ డ్రామా కదా.. సెట్స్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

-ఒక సినిమాకి సెట్ వేసినప్పుడు అది ఆడియన్స్‌కి సెట్ అని తెలియకపోవాలి. అప్పుడే ఒక ఆర్ట్ డైరెక్టర్ సక్సెస్ అయినట్టు. నా వరకు ఈ సినిమాకి వేసిన సెట్స్‌ను ఆడియన్స్ అవి సెట్ అని గ్రహించలేరు. అంత నేచురల్‌గా ఉంటాయి.

-ఇది 70-80లలో జరిగే కథ. ఇదివరకే చాలా పీరియడ్ సినిమాలు చేశాను. ఆ అనుభవం నాకు ఉంది.

-'పెద్ది' విజయనగరం ఏరియాలో జరిగే కథ. అక్కడి వీధులు, క్లాక్ టవర్ ఇవన్నీ కూడా రీ క్రియేట్ చేశాం. విజయనగరం చుట్టుపక్కల ప్రాంతాలు కూడా డిజైన్ చేశాం. అలాగే కుస్తీ, క్రికెట్ ఆటల విషయంలో కూడా చాలా కేర్ తీసుకున్నాం. ఇందులో ఇప్పటివరకు ఎవరూ చూడని కుస్తీ సెటప్ చేశాం. దానికోసం అండర్‌గ్రౌండ్ సెటప్‌లో షూట్ చేశాం. చరణ్ గారు గదతో కనిపించిన షాట్ అక్కడే చేశాం.

డీవోపీ రత్నవేలు గురించి?

డీవోపీకి, ఆర్ట్ డైరెక్టర్‌కి ఒక సింక్‌లో ఉంటే సినిమా ఖచ్చితంగా పర్ఫెక్ట్‌గా వస్తుంది. ఇందులో అలాంటి మంచి సింక్ కుదిరింది. రత్నవేలు గారితో పని చేయడం చాలా ఆనందంగా అనిపించింది. మంచి కోఆర్డినేషన్‌తో వర్క్ చేశాం.

ఇందులో క్రికెట్ ఉంది కదా.. 'లగాన్' లాగా ఉంటుందా?

లేదండి. 'లగాన్' బ్రిటిష్ కాలంలో జరిగిన కథ. ఇది 70-80 మధ్యలో విజయనగరం బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది. మీరు క్రికెట్ చూస్తున్నప్పుడు మన ఊర్లో పొలాల గట్ల మీద కూర్చుని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ ఉంటుందో అంత నేచురల్ ఫీలింగ్ క్యారీ అవుతుంది.

-ఈ సినిమాకి ఏడాదికిపైగానే ప్రీ ప్రొడక్షన్ చేశాం. ఆ సమయంలోనే ప్రతి సెట్‌కు సంబంధించిన మినియేచర్స్ క్రియేట్ చేసుకున్నాం. ఈ సినిమాకి వేసిన ప్రతి సెట్‌ను కూడా ఓపెన్ గ్రౌండ్‌లోనే వేశాం. నేచురల్ లైట్‌లోనే తీశాం.

-ఇందులో ఒక హిల్ స్టేషన్ ఊరు కావాలి. అది హైదరాబాద్‌లోని ఒక బూత్ బంగ్లాలో వేశాం. మీరు సినిమా చూస్తున్నప్పుడు అది ఒక కొండ కింద ఉన్న ఊరిలా అనిపిస్తుంది. ఆ సెట్ వేయడం చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది.

-డైరెక్టర్ బుచ్చిబాబు గారు, నేను చాలా మంచి కోఆర్డినేషన్‌తో వర్క్ చేశాం. ఇందులో చెరుకు ఫ్యాక్టరీ ఉంటుంది. అది కూడా సెట్. కాకపోతే అందులో బ్యూటీ ఏంటంటే మీరు ఒక్కటీ కూడా సెట్ అని పసిగట్టలేరు.

'పెద్ది' కోసం ఎన్ని సెట్లు వేశారు?

-స్క్రాచ్ నుంచి వేసిన సెట్స్ 24 ఉంటాయి. అలా కాకుండా సెటప్స్ అయితే దాదాపు 60-70 పైగానే ఉంటాయి. చిన్న సినిమా అయితే మనం ఎక్కడికైనా వెళ్లి షూట్ చేసుకోవచ్చు. ఇంత పెద్ద స్టార్ కాస్ట్‌తో వెళ్లి షూట్ చేయడం మామూలు విషయం కాదు. లోకేషన్స్ మన కంఫర్ట్‌లో పెట్టుకుంటేనే షూట్ చేయగలుగుతాం. విజయనగరం సెట్ వేసి దాదాపు ఏడాది అవుతుంది. ఎప్పుడు కావాలిస్తే అప్పుడు షూట్ చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. అన్ని వెదర్ కండిషన్స్‌కు అనుకూలంగా ఉండేలాగే ఆ సెట్ వేసాం.

-ఇందులో హీరో గారు వాడే బ్యాట్ కూడా చాలా నేచురల్ ప్రొడక్షన్ డిజైన్ నుంచి వచ్చింది. ఒక దేశీ ఆటగాడు తనకు దొరికే ముడిసరుకులతో బ్యాట్‌ని ఎలా తయారు చేసుకుంటాడో ఆ బ్యాట్ కూడా అంతే నేచురల్‌గా ఉంటుంది. అలాగే తనకు ఒక మేనరిజం ఉంటుంది. అవన్నీ కూడా అందులో రూపొందించడం జరిగింది.

చరణ్ గారితో మీ బాండింగ్ గురించి?

-నేను వేసిన ప్రతి సెట్‌ని చరణ్ గారు అప్రిషియేట్ చేశారు. ట్రైన్ సెటప్, స్పెషల్ సాంగ్ సెట్, కుస్తీ... ఇలా ప్రతి సెట్ ఆయనకి చాలా నచ్చాయి. చరణ్ గారిని కలవడానికి వచ్చిన చాలామంది కూడా సెట్స్ చాలా నేచురల్‌గా ఉన్నాయని చెప్పారు.

చరణ్ గారికి గాయం ఎలా అయింది?

యాక్షన్ సీక్వెన్స్‌లో కుస్తీ సమయంలో అయింది. అలాంటి కండీషన్‌లో కూడా చరణ్ గారు వెంటనే మళ్లీ షూటింగ్‌లోకి వచ్చారు. ఎందుకంటే ఆ నెల షూట్ చేయకపోతే ఆర్టిస్ట్ డేట్స్ అన్నీ మిస్ అయిపోతాయి. అందుకే మళ్లీ వెంటనే వచ్చి చేశారు.

'పెద్ది' కథ గురించి?

ఇది వన్ ఆఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్. థియేటర్ నుంచి బయటకు వచ్చినప్పుడు ఖచ్చితంగా కళ్లల్లో నీళ్లు తిరుగుతాయి. 'పెద్ది' జర్నీతో అంతలా ట్రావెల్ అవుతారు. కచ్చితంగా ఆ ఎమోషన్ అయితే ఉంటుంది.

-సుకుమార్ గారు మొన్న ఈ సినిమాలో చరణ్ పర్ఫార్మెన్స్ 'రంగస్థలం'కి మించి ఉంటుందని అన్నారు. దానికి కారణం ఈ కథలో అంత బలం ఉంది.

మీ నుంచి కొత్తగా రాబోతున్న సినిమాలు?

'పారడైజ్', అలాగే చిరంజీవి గారి సినిమా.

# సాగర్ కె చంద్ర చేతులు మీదుగా "అగ్లీ స్టోరీ" మూవీ ట్రైలర్ విడుదల



ప్రేమలోని చీకటి కోణాన్ని ధైర్యంగా చూపించే 'అగ్లీ స్టోరీ' ట్రైలర్ ఆకట్టుకునే విధంగా, తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'భీమ్లా నాయక్' డైరెక్టర్ సాగర్ కె చంద్ర చేతులు మీదుగా ట్రైలర్ విడుదల అయ్యింది. నందు, అవికా గోర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంటెన్స్ నెరేషన్, బలమైన ఎమోషన్స్, ఊహించని ట్విస్టులతో నిండిన ఈ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. సంగీత దర్శకుడు శ్రావణ్ భరద్వాజ్ స్కోర్ ట్రైలర్‌ను మరింత ఆకర్షణీయం చేసింది. ఉత్కంఠ, ఆందోళన, ఆకర్షణ మూడింటినీ సమానంగా కలిపి రూపొందించిన ఈ ట్రైలర్ సినిమా విజయాన్ని ముందే సూచిస్తోంది. రియా జియా ప్రొడక్షన్ వాల్యూస్ చాలా అద్భుతంగా ఉండేలా సూచిస్తున్నాయి. ఈ సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో మూవీ టీం సినిమా ఔట్ పుట్ పై సంతోషం వ్యక్తం చేసింది. సినిమా పట్ల తమ నమ్మకాన్ని తెలియజేసింది.

డైరెక్టర్ ప్రణవ స్వరూప్ మాట్లాడుతూ, "ప్రతి ప్రేమకు ఓ చీకటి వైపు ఉంటుంది. ఆ సత్యాన్ని బలంగా చెప్పడమే మా లక్ష్యం. నందు, అవికా నటన ఈ చిత్రానికి బలం చేకూర్చింది. మా ప్రొడ్యూసర్లు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారు ఈ సినిమా క్వాలిటీ విషయంలో నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. కచ్చితంగా ఈ సినిమా చూసి, ప్రేక్షకులు థియేటర్లలో మంచి అనుభవం పొందుతారు" అని తెలిపారు. అలాగే ట్రైలర్ లాంచ్ చేసిన సాగర్ కె చంద్ర గారికి కృతజ్ఞతలు తెలిపారు.హీరో నందు మాట్లాడుతూ, "ఈ పాత్ర నాకు కొత్త ఛాలెంజ్. ఆసక్తికరమైన థ్రిల్లింగ్ సీన్స్‌తో నిండిన స్టోరీ ఇది. అవికా మంచి ఎమోషనల్ డెప్త్ ఇచ్చింది. డైరెక్టర్ ప్రణవ గారు ఈ సినిమాని చాలా బాగా తీశారు. ప్రొడ్యూసర్లు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారు అద్భుతమైన నిర్మాణ విలువలు అందించారు. ప్రేక్షకులు ఈ సినిమాని కచ్చితంగా ఆస్వాదిస్తారు" అని తన ఉత్సాహం చూపించారు.అవికా గోర్ మాట్లాడుతూ, "ఈ చిత్రం ద్వారా ప్రేమ యొక్క వాస్తవాలను చూపించాలనుకున్నాం. ట్రైలర్ చూశాక చాలా ఆనందంగా ఉంది. ఇంత అద్భుతమైన సినిమాలో అవకాశం రావడం నా అదృష్టం. డైరెక్టర్ ప్రణవ గారికి, నిర్మాతలు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారికి రుణపడి ఉంటాను. మే 22న థియేటర్లలో కలుద్దాం" అని అన్నారు. అలాగే ట్రైలర్ లాంచ్ చేసిన సాగర్ కె చంద్ర గారికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నిర్మాతలు సుభాషిణి గారు, లక్ష్మణ్ గారు మాట్లాడుతూ.. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. డైరెక్టర్ ప్రణవ పనితనాన్ని.. నందు, అవిక ప్రదర్శనలను ఎంతగానో మెచ్చుకున్నారు. అలాగే ఈ మూవీకి మొదటి నుంచి ఎంతో సహకారం అందించిన బెక్కం వేణు గోపాల్ గారికి, ట్రైలర్ లాంచ్ చేసిన సాగర్ కె చంద్ర గారికి కృతజ్ఞతలు తెలిపారు.నిర్మాత బెక్కం వేణు గోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా కోసం టీం చాలా కష్ట పడిందని, ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని, ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని అన్నారు. మూవీ టీంకి తన బెస్ట్ విషెస్ తెలిపారు.

సాగర్ కె చంద్ర మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందని టీం ని కొనియాడారు. ఈ సినిమాని తప్పకుండా ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. మూవీ టీంకి తన బెస్ట్ విషెస్ తెలిపారు.నటీనటులు : నందు, అవికా గోర్, రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా మరియు ప్రజ్ఞా నయన్

# నితిన్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త సినిమా ఘనంగా ప్రారంభం



ప్రముఖ కథానాయకుడు నితిన్ తదుపరి ఆసక్తికరమైన చిత్రం సాంప్రదాయ పూజా కార్యక్రమంతో అధికారికంగా ప్రారంభమైంది.

నాణ్యమైన, విజయవంతమైన చిత్రాలను అందించడంలో పేరుగాంచిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి, ప్రతిభావంతులైన దర్శకులు నారి సిరిసవాడ మరియు సోమశేఖర్ టి దర్శకత్వం వహిస్తున్నారు. బలమైన సృజనాత్మక బృందం ఏకమవ్వడంతో, ప్రకటనతోనే ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

ఈ చిత్రంలో నితిన్ కథానాయకుడిగా నటిస్తుండగా, రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా అనిత్ మదాడి, కళా దర్శకుడిగా జానీ షేక్ వ్యవహరిస్తున్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక బృందం తమ నైపుణ్యంతో దృశ్యపరంగా ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు.

ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ నిర్మాణ సంస్థల కలయికలో ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలు రావడంతో, ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది.ఈ సినిమా చిత్రీకరణ మే రెండో వారం నుండి ప్రారంభం కానుంది. చిత్ర యూనిట్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, షూటింగ్ మొదలుపెట్టడానికి సన్నద్ధమవుతోంది.ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

నటీనటులు: నితిన్, రితికా నాయక్

# ఉపాధి హామీ పనిచేసేవారు పని ప్రదేశంలో జాగ్రత్తగా ఉండాలి ఏపీవో అంజిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే 6 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం లో పనిచేసే ఉపాధి పనివారు పని ప్రదేశంలో జాగ్రత్తగా ఉండాలి అని ఏపీవో అంజిరెడ్డి తెలిపారు వాగులు కాలువలు శుభ్రం చేసేటప్పుడు ఈ రుపకళ గమనిస్తూ జాగ్రత్తగా ముందుకు వెళ్లేప్రయత్నంచేయాలిఅనితెలిపారు పనికి వచ్చినటువంటి వారు పనికి రానటువంటి తన మిత్రులకు సహోదరులకు పనికి వచ్చేలాగా వారి జాబ్ కార్డు పని దినములు వారు సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరూ చేశాను చేసి కలిసిమెలిసి ఉపాధి హామీ పనిలో పాల్గొని ప్రభుత్వం ఇస్తున్న పథకాన్ని చదివినియోగం చేసుకోవాలని ఏపీఓ



అంజిరెడ్డి తెలిపారు పని ప్రదేశంలో పని వారందరూ జాగ్రత్తగా పనులు చేయాలని పని ముగించుకుని త్వరగా ఇంటికి వెళ్లి ఎండ దెబ్బ తగలకుండా విశ్రాంతి తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ బి శేఖర్ సీనియర్ మేటి సంజీవులు తెలిపారు

# రైతు వారంలో నూతన దిశ డిజిటల్ మార్కెటింగ్, నానో ఎరువులపై ఫోకస్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 6:**తెలంగాణ ప్రభుత్వము నిర్వహించుచున్న 99రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వ్యవసాయ మరియు సహకార శాఖ రైతు వారము 04-05-2026 నుండి 09-05-2026 వరకు జరుగుతున్నది. అందులో భాగంగా బుధవారం ఫార్మర్ సర్వీస్ కో ఆపరేటివ్ సోసైటీ ఖీూజూ శామీర్పేట్ నందు కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఖీూజూ శామీర్పేట్ , సంఘమునందు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సహకార శాఖా ఆధ్వర్యం లో నిర్వహించిన "రైతు వారము" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్.ఎల్.ఏ జష్ట్ర.మల్లారెడ్డి , పి.ఎస్. రాహుల్ రాజ్ ఐఏఎస్ గారు (స్పెషల్ కమిషనర్ ఫర్ కోఆపరేషన్ అండ్ రిజిస్టర్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, తెలంగాణ), శ్రీమతి సురేఖా రాణి , జీ= వి .నాగలింగచారి గారు, జిల్లా సహకార అధికారి మల్కాజిగిరి, మధుకర్ రెడ్డి (ఛైర్మన్) మరియు వారి డైరెక్టర్లు, అలాగే కెనరా బ్యాంక్ లీడ్ బ్యాంకు మేనేజర్ , సి శివకుమార్, జె .రవి , మునిసిపల్ చైర్ పర్సన్ మూడుచింతలపల్లి, శ్రీమతి కంటం శిరీషా కృష్ణ రెడ్డి , మునిసిపల్ ఛైర్మెన్ అలియాబాద్ మరియు సంఘ డైరెక్టర్లు , మునిసిపల్ కౌన్సర్ లు , రైతు సంఘం సభ్యులు మరియు పవన్ కళ్యాణ్ , డొమైన్ ఆఫీసర్ . అందులో భాగంగా బ్యాంకు ల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు అంశం మరియు క్రింద అంశములు చర్చించడం జరిగినది .

1. వరి ధాన్యం సేకరణ గురించి
2. ఇన్పుట్లు మరియు నానో ఎరువులు
3. పంట రుణాలు
4. సహకార క్లబ్స్ అండ్ యువత భాగ్యస్వామ్యము
5. ఎఫ్ పి ఓ సభ్యత్వము ఉపయోగాయాలు
6. మార్కెటింగ్ అండ్ డిజిటల్ పరివర్తన
7. రైతు శాస్త్రవేత్తల పరస్పర చర్చ

ఈ సందర్భంగా, శ్రీ. పీస్.రాహుల్ రాజ్ రిజిస్ట్రార్ గారు రైతులతో మట్లాడుతూ ఓంటరిగా కాకుండా, సమూహాలుగా, ఎఫ్.పి.ఓ.లు ఏర్పరుచుకోని, బలంగా నిలబడాలని, తద్వారా మార్కెటింగ్ అవకాశాలు, రుణాలు వంటి లాభాలు పొందగలుగుతారని వివరించారు. ఈ కార్యక్రమం రైతులలో బలం, చైతన్యం కల్పించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు.

# శ్రీ రంగనాథ స్వామివారి కల్యాణోత్సవంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నార






**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 06 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా ఆందోల్ లోని పురాతన దేవాలయం శ్రీ రంగనాథ స్వామివారి కల్యాణం పురస్కరించుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా దేవాలయ అధికారులు, అర్చకులు, మంత్రి గారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు, మంత్రిస్వామి వారి కల్యాణాన్ని తిలకించారు, అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ, దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, (చిట్టిబాబు), చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# టెక్నికల్, బ్యాంకింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ టాస్క్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన బ్యాచ్ లు ప్రారంభం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -06(ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల టాస్క్(తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

డిగ్రీ/బీటెక్ అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓరియెంటషన్ కు హాజరు కావాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న




అభ్యర్థులకు 11 వ తేదీ నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు.టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 9573420718, 7075522671 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 06 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలోగల పెద్దారెడ్డిపేట, రైతు వేదిక నందు, ఈరోజు బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగాప్రొఫెసర్ జయశంకర్, విశ్వవిద్యాలయం,రాజేంద్రనగర్శాస్త్రవేత్తలు,ఈ సమావేశంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగావీరుమాట్లాడుతూ, యూరియా వినియోగం తగ్గించుకొని సిఫార్సు చేసిన మేరకు వాడుకోవాలని అధిక రసాయనం వాడకం తగ్గించుకోవాలని పంట మార్పిడి పాటించడం, గిరాకీ ఉన్న వరి రకాలు సాగు చేసుకోవడం,సేంద్రీయవ్యవసాయంపచ్చి రొట్ట, ఎరువునిచ్చే జీలుగ,జనుము వేయాలని, మట్టి పరీక్షలు చేసుకొని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలనివంటి అంశాల మీద శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవీలత, డాక్టర్ వెంకటేష్,మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ భాగేశ్ , సెక్రెటరీ సుమన్, గ్రామస్తులు,రైతులు కుమ్మరి లింగయ్య, తలారి అంజయ్య,మహేష్, బీరప్ప,హన్మప్ప,ఎల్లయ్య, ఇతర రైతులు పాల్గొన్నారు

## ఏటీఎంలో చోరీ

అనంతపురం, మే 6శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ధర్మరంలోని పార్థసారథి నగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఐడీఎఫ్సీ బ్యాంకు ఏటీఎంను దుండగులు ఏకంగా మెషీన్‌తో సహా ఎత్తుకెళ్లడం స్థానికంగా కలకలం రేపింది. బుధవారం తెల్లవారుజామున కొందరు దుండుగులు ఏటీఎంలో నగదు చోరీ చేయడానికి ఏకంగా మేషిన్ ను బొలెరోతో పెకిలించి ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. ముగ్గురు వ్యక్తులు మాస్కులు ధరించి బొలెరో వాహనంలో ఏటీఎం సెంటర్ వద్దకు చేరుకున్నారు. మొదటగా మెషీన్‌లోని డబ్బును దొంగిలించేందుకు రాడ్లతో పగలగొట్టాలని చూశారు. ఎంత ప్రయత్నించినా వారికి ఓపెన్ చేయడం సాధ్యం కాకపోవడంతో నిందితులు ఏకంగా ఏటీఎం మెషీన్‌నే ఎత్తుకెళ్లాలని డిసైడ్ అయ్యారు.

వెంటనే తాము తెచ్చిన బొలెరో వాహనానికి తాళ్లు కట్టి, యఓ మెషీన్‌ను బలంగా పెకిలించారు. తరువాత ఏటీఎం మెషీన్‌ను బొలెరోలో ఎక్కించుకుని అక్కడి నుండి వెంటనే పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఐడీఎఫ్సీ ఏటీఎం సెంటర్‌కు చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు వాహనంలో బత్తలపల్లి వైపు వెళ్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఆ మార్గంలోని సీసీ కెమెరా దృశ్యాలను సేకరించి, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ధర్మవరంలో ఉన్న ప్రధాన రహదారిపై ఉన్న ఏటీఎం మెషీన్‌ను దొంగలు ఎత్తుకెళ్లడంతో ప్రజల్లో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలోని మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో ఇటీవల ఏటీఎం చోరీ జరిగింది. స్థానిక ప్రధాన జంక్షన్ వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్‌ను లక్ష్యంగా చేసుకున్న దొంగలు, అర్ధరాత్రి సమయంలో గ్యాస్ కట్టర్లతో ఏటీఎం మెషీన్‌ను కట్ చేశారు. లోపల ఉన్న సుమారు రూ. 10 లక్షలకు పైగా నగదును ఎత్తుకెళ్లారు. లోపలికి వెళ్లగానే సీసీ కెమెరాలకు నల్లటి రంగు పూసి సాక్ష్యాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారు. అలారం మోగకుండా వైర్లు కట్ చేసి ఈ దొంగతనానికి పాల్పడ్డారు. క్లూస్ టీమ్ సాయంతో పోలీసులు నిందితుల కోసం దర్యాప్తు చేపట్టారు.

# లోపాలను ఎత్తి చూపడమే జర్నలిజం

హైదరాబాద్, మే 6 () అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య 100వ వార్షికోత్సవ కాంగ్రెస్ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం హాజరయ్యారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 3 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీడియా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మీడియా బలంగా వుండాలని.... 'ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభమని తెలిపారు. లోపాలను నిర్భయంగా ఎత్తిచూపడమే పత్రికల ఉద్దేశ్యమని..., ఇటీవల కాలంలో ఈ 'నిర్భీతి'కి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అణచివేతను ప్రశ్నించే స్వతంత్ర మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దేశద్రోహం, యుఎపిఎ వంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ఆందోళనకరమన్నారు. . సమాచార ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా వాస్తవాలను బయటకు రాకుండా చేసే ప్రయత్నంలో భాగమేనని... . జర్నలిస్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు ఆన్‌లైన్ వేధింపులు పెరిగాయని, ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన అంశాలపై వార్తలు రాసే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. మారుతున్న సాంకేతిక కాలంలో జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు, డిజిటల్ యుగంలో వార్తా సేకరణలోని సాధకబాధకాలు వంటి అంశాలపై చర్చించనున్నట్టు సిల్వేరి శ్రీశైలం తెలిపారు. భవిష్యత్తు తరాల జర్నలిస్టులకు ఒక దిశానిర్దేశం చేయనున్న ఇలాంటి అత్యున్నత స్థాయి సదస్సులో పాల్గొనడం ద్వారా లభించే అనుభవం, మన దేశంలో బాధ్యతాయుతమైన, పారదర్శకమైన జర్నలిజాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుంది ఆయన అన్నారు.పత్రికా స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు, సమాచారం తెలుసుకోవాలనే పౌరుల ప్రాథమిక హక్కు.పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత గురించి చర్చిస్తున్న తరుణంలో, భారతీయ మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లను, సాధించిన విజయాలను ఈ అంతర్జాతీయ వేదికపై వినిపించే అవకాశం దక్కడం తెలుగు జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలానికి దక్కడం విశేషం. ఇది వ్యక్తిగత గౌరవమే కాకుండా, మన దేశ జర్నలిస్టులందరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్టు ఔజఏఎ కార్యవర్గం తెలిపింది. జర్నలిస్టుల హక్కులు, వారి భద్రత, స్వయంప్రతిపత్తిని కాపాడటమే లక్ష్యంగా ఈ అంతర్జాతీయ ఫోరమ్ ప్రధాన ఉద్దేశం.ఈ సమావేశాల్లో 140 దేశాల నుండి జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. 1972లో స్థాపించబడిన ఔజఏఎదేశంలో నైతిక బాధ్యతాయుతమైన జర్నలిజం కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. సిల్వేరి శ్రీశైలం 2018 నుంచి 2021 వరకు ఔజఏఎ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలో రాజేంద్ర ప్రభు, ఎన్.డి. త్రిఖా వంటి దిగ్గజ జర్నలిస్టుల మార్గదర్శకత్వంలో పత్రికా స్వేచ్ఛ కోసం, పని చేసే జర్నలిస్టుల ప్రాథమిక హక్కుల కోసం ఆయన పోరాడారు. ప్రస్తుతం ఆయన ఛానల్‌లో సెంట్రల్ డెస్క్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన సుదీర్ఘ కెరీర్‌లో అనేక సంచలనాత్మక ఇన్వెస్టిగేటివ్ కథనాలను వెలుగులోకి తెచ్చారు. ముఖ్యంగా బల్క్ డ్రగ్ కుంభకోణం, మిలిటరీ డైరీ ఫామ్ అవకతవకలు, ఆర్మీ రిక్రూట్‌మెంట్ స్కామ్, ఃఆఒ బాడీ ఆర్మర్ ప్లేట్ల వ్యవహారం మరియు మిధాని ( ఫర్నేస్ కొనుగోలు స్కామ్ వంటి వాటిపై ఆయన చేసిన రిపోర్టింగ్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

## విశ్రాంత ఉద్యోగి కి డాక్టరేట్ మిత్రుల చే ఘన సన్మానం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతిని ధి మే 06 2026 ఏటూరునాగారం**ఏటూరునాగారం మండల కేంద్రంలో శంకరాజుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు డాక్టర్ చల్ల గురుగుల చలపతి గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా మొదటిసారిగా మండల కేంద్రం లోని సాయిబాబా దేవాలయం ను బుధవారం దర్శించుకున్నారు. అర్చకుల ఆధ్వర్యంలో సాయి నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సాయిబాబా దేవాలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, చలపతి మిత్రులు ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చైర్మన్ ప్రభాకర్ ఈ సందర్భంగా ఆయన్ను ఉద్దేశించి మాట్లాడుతూ చలపతి ఉపాధ్యాయు వృత్తి లో కొనసాగుతు, ప్రమోషన్ తో హెడ్మాస్టర్ గా పనిచేసి పదవీ విరమణ పొందారు. అలాగే ప్రతి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, స్థానిక వై జంక్షన్ కూడలిలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపకుడు గా నిలబడి, తాను ఒక ముద్ర వేసుకున్నాడు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు ఒక మంచి ఉపాధ్యాయుడుగా ఎంతోమంది విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపారు అని, అలాగే సాయిబాబా దేవాలయంకు కూడా తను అందించిన ప్రోత్సాహకాలు,సహకారాన్ని ఎల్లప్పుడూ మరువలేనివి అని కొనియాడారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ లో భాగంగా దేవాలయం లో జరిగే అన్న ప్రసాదం స్వీకరించే భక్తుల కోసం దేవాలయానికి 500 స్టీల్ ప్లేట్లు కూడా బహుకరించారని అన్నారు.సాయి నాధుని ఆశీస్సులు ఎల్లా వేళలా తన కుటుంబం సభ్యులపై ఉండాలని అర్చకులు ఆనంద్ పాండే శర్మ అక్షింతలతో,ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, మిత్రులు చలపతి కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గంజి రమేష్, మిత్రులు కోడి వెంకట్, నూతి. రమేష్, ఆర్టిస్ట్ తిరుపతి,పాలకుర్తి శ్రీనివాస్,ఉపాధ్యాయుడు బాణోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం పాలెం ప్రాజెక్టులో మృతి దేహం లభ్యం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 0 5 2026 వెంకటాపురం** ములుగు జిల్లా మండల కేంద్రంలోని వెంకటాపురం మండలంలోని. పాలెం గ్రామంలోని పాలెం ప్రాజెక్టులో గుర్తు తెలియని మృతి దేహం లభ్యం కావడంతో పోలీసులు దానిపై విచారణ కొనసాగిస్తున్నారు

ఈ మృతి పై అనుమానాలు పోలీసులకు రావడం తో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు చంపి నీటిలో వేశారా లేక తాను నీటిలో దూకి మృతి చెందాడ అనే కోణంలో విచారిస్తూ వ్యక్తి వివరణ కోసం సమాచారం తెలియజేస్తూ మృతిదేహాన్ని వెంకటాపురం మండలంలోని సామాజిక వైద్యశాలలో మార్చరిలో భద్రపరిచారు

## వికలాంగులకు బ్యాటరీ వాహనాలను పంపిణీ చేసిన భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



భువనగిరి:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రావి భద్ర రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు హాజరై, అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ చామల గారు మాట్లాడుతూ, దివ్యాంగుల సాధికారతకు ప్రభుత్వం మరియు సంస్థలు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని కొనియాడారు. బ్యాటరీ వాహనాల ద్వారా దివ్యాంగుల ప్రయాణం సులభతరం అవుతుందని, తద్వారా వారు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయగలరని ఆకాంక్షించారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర రావు గారు, వికలాంగుల సంఘం లిచైర్మన్ ముత్తినేని వీరయ్య గారు, యాదాద్రి జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవాయి ఛిస్తీ గారు, అలాగే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (Xూజూ) ప్రతినిధులుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. సుధాకర్ రావు గారు మరియు జనరల్ మేనేజర్ జి.వి. సత్యనారాయణ గారు మరియు వివిధ శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలలో ఢిల్లీ శ్రీవేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ సమావేశం

ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాల 157వ గవర్నింగ్ బాడీ సమావేశం టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు అధ్యక్షతన బుధవారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో జరిగింది.ఈ సమావేశంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వర్ఘూల రవి పాల్గొన్నారు.ఈ సమావేశంలో విద్యార్థుల సౌకర్యార్థం ఢిల్లీలో ఆడిటోరియం, అదనపు బ్లాకుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తరగతి గదుల్లో ఏసీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే, టీటీడీ ఉద్యోగుల తరహాలో ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి లడ్డూ కార్డులు, శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఆమోదం తెలిపారు. విద్యార్థులను పరిశోధనలు, ఆర్టికల్స్, పబ్లికేషన్స్ వైపు ప్రోత్సహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వర్ఘూల రవి కళాశాల అభివృద్ధి, విద్యా కార్యక్రమాలపై సమగ్ర నివేదికను చైర్మన్, ఈవోలకు నివేదించారు.

## కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క నిప్పులు: 'దొర ధోరణి' వీడాలని హెచ్చరిక



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 06 2026 ఏటూరునాగారం** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిల పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీవ్రంగా ఖండించారు.

వరంగల్ సభలో కేటీఆర్ మాట్లాడిన తీరు ఆయన అహంకారానికి, దొర ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికే రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ ను పాతరేశారని, ఇప్పటికైనా ఫామ్ హౌస్, ఫారిన్ టుర్లు సంస్కృతి వీడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేటీఆర్ కు సీతక్క హితవు పలికారు.

వ్యక్తిగత దూషణలకు దిగిన కేటీఆర్ తక్షణమే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రైతు రుణమాఫీ అరకొరగా జరిగిందని, నాలుగు విడతల పేరుతో వడ్డీల భారం మోపారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 9 నెలలలోనే ?9,000 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి తన నిబద్ధతను చాటుకుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఇవ్వని పంట బోనస్ ను ఇప్పుడు తమ ప్రభుత్వం అందిస్తోందని గుర్తుచేశారు.

బీఆర్ఎస్ హయాంలో చనిపోయిన రైతు కుటుంబాలు పరిహారం కోసం కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం మానవత్వంతో ఆ కుటుంబాలను ఆదుకుంటోందని చెప్పారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్ కు లేదని, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ గతంలో చేసిన ఆరోపణలే అందుకు సాక్ష్యమని ఎద్దేవా చేశారు.

సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధిని చూసి ఓర్వలేక కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికే రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను పాతరేశారని, ఇప్పటికైనా ఫామ్‌హౌస్, ఫారిన్ టూర్ల సంస్కృతి వీడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేటీఆర్ కు సీతక్క హితవు పలికారు.

## రైతును రాజుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి చరణ్

**జహీరాబాద్, మే 6 ప్రజాబలం ప్రతినిధి:** రైతును రాజుల మార్చడమే లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి చరణ్ పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణం లోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయి చరణ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు శేఖర్, జాఫర్, అఖిల్, కిషన్, అంజద్, శంకర్ పాటిల్, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.





## గోవింద క్షేత్రానికి ఏ.సీ. బహూకరణ -- దాతృత్వం చాటుకున్న విద్యుత్ఉద్యోగి బి.దశరథం



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల(గోవింద క్షేత్రం) శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి హౌసింగ్ బోర్డ్ లోని వెంకటేశ్వర కాలనీ కమిటీ కార్యదర్శి విద్యుత్ శాఖ ఉద్యోగి బి.దశరథం,వరలక్ష్మి దంపతులు1.5 టన్నుల ఎల్.జీ.ఏసీని దేవాలయానికి బుధవారం నాడు బహుకరించారు.50 వేల రూపాయల విలువగల ఏసీని దేవాలయ కమిటీ కార్యదర్శి ఏం.నాగరాజు కోశాధికారి బాలరాజు,కమిటీ సభ్యులు లక్ష్మీ నరసింహ గౌడ్,రమేష్, చారి, లక్ష్మా రెడ్డి,చిగుళ్ళపల్లి రమణకుమార్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పూజారికి దేవాలయంలో అందజేశారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి,శాలువలు తీర్థ ప్రసాదం అందజేశారు.ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్న వారి కుటుంబానికి స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ సభ్యులు,గోవింద క్షేత్ర కమిటీ సభ్యులు,భజన మండలి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ లో , " శ్రీ వైష్ణవులకు " తీవ్ర అన్యాయం శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్



హైద్రాబాద్ మే 6: తెలంగాణా ప్రభుత్వం భర్తీ చేసిన కార్పొరేషన్ పదవుల్లో,బ్రాహ్మణ కార్పొరేషన్ విషయం లో,చైర్మన్ పదవి,మరియు వైస్ చైర్మన్ పదవి,రెండు కూడా బ్రాహ్మణుల చేతనే భర్తీ చేయడం మూలంగా, " శ్రీ వైష్ణవులకు " తీవ్ర అన్యాయం జరిగింది.ఇది సరైంది కాదని శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా,డైరెక్టర్స్ ను నియామకం చేసే సందర్భం లో,50 శాతం పదవులు శ్రీ వైష్ణవులకు కేటాయించి,తగు సమ న్యాయం చేకూర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి శ్రీధర్ బాబు లను కోరారు .మీకు శ్రీ వైష్ణవుల సహకారం అవసరం ఉంటే మా విజ్ఞప్తి పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభాకర్ డిమాండ్ చేసారు.

# పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశం.

# ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తున్నాం.









**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 06 2026 ఏటూరునాగారం** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం లోని ఆశ్రమ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా దర్బార్ దరఖాస్తు ఫామ్ ను రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ఆవిష్కరించి, కొండాయి,దొడ్ల,మల్యాల,దొడ్ల కొత్తూరు, గోవిందరాజుల కాలనీ గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

అనంతరం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో చిన్నబోయినపల్లి, శివాపూర్, షాపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ములుగు జిల్లా లో వినూత్నంగా గ్రామాలలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వడివడిగా గ్రామాలలోని ప్రజల సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించుకుంటూ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు.

ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ఫిర్యాదు దారుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాన్ని రూపొందించడం జరిగిందని అందులో అర్జీదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చని అన్నారు.

కొండాయి గ్రామంలో అర్హులైన 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జంపన్న వాగు ప్రవాహం ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లో ఇండ్లను నిర్మించుకోకుండా సురక్షిత ప్రాంతాలలో శాశ్వత ప్రతిపాదికన ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన అనంతరం గ్రామాలలోని సమస్యలను పరిష్కరించడం కోసం నిధులు కేటాయిస్తున్నామని, గ్రామసభల ఆమోదం ద్వారానే ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులకు నిధులను వెచ్చించాలని అన్నారు.

ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో అనేకమంది ఫిర్యాదుదారులు ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నూతన పెన్షన్ల మంజూరు, అటవీ భూముల సమస్యలు గూర్చి అర్జీలు సమర్పిస్తున్నారని వాటన్నిటిని ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి అర్హులైన జాబితా సిద్ధం చేస్తున్నామని, రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

జూన్ మాసంలో నూతన పెన్షన్లను అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని స్పష్టం చేశారు. అటవీ భూముల పలు సమస్యలు తలెత్తుతున్న తరుణంలో త్వరలోనే అటవీశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించే విధంగా విధివిధానాలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని రాష్ట్రంలోనే అధిక అటవీ విస్తీర్ణంలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు.

పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ప్రథమ స్థానంలో రావడం గర్వకారణంగా ఉందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను అధికారులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన నేరుగా తమకు తెలియజేయవచ్చని సూచించారు. అధికారులు సమన్వయంతో శక్తి వంచనతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రతి గ్రామానికి ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా అందించడానికి కృషి చేయాలన్నారు.

అనంతరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 589/600 అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన ఏటూరు నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కోరం కున్నత్ కృష్ణ అనే విద్యార్థిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి శాలువతో సత్కరించి అభినందించారు.

జిల్లాలోని అన్ని మండలాల యంసిసి కేంద్రాలకు స్వచ్ఛభారత్ మిషన్ నిదుల ద్వారా 10 కంప్యూటర్లు, స్కానర్, ప్రింటర్ లను, ఏటూరు నాగారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ లతో కలిసి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి., సంపత్ రావు, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, కొండాయి సర్పంచ్ ఆలం మానస, చిన్నబోయినపల్లి, షా పల్లి సర్పంచులు జిల్లా అధికారులు,

స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్,యంపిడిఓ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం

## చిన్నబోయినపల్లిలో 11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 06 2026 ఏటూరునాగారం** ఏజెన్సీ గ్రామాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం ఉండేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో రూ.1.46 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సౌకర్యం అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నబోయినపల్లి 1.46 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉప విద్యుత్ కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఈ ఉపకేంద్రం ద్వారా సుమారు చుట్టుపక్కల 14 గిరిజన గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ ఈ బిక్షపతి, డి ఈ నాగేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పటు

## జాకారంలో 3.76 కోట్లతో నిర్మించిన 11 కె.వి. ఉప కేంద్రం ప్రారంభం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 06 2026 ములుగు**ములుగు జిల్లా వ్యాప్తంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.41 కోట్ల నిధులతో 12 విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ రూ.3.76 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రూ.41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే 3 ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకురాగా, మరో ఉప కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. మిగిలిన ఉప కేంద్రాలు వివిధ దశల నిర్మాణ పనులలో ఉన్నాయని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, టీఎస్ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ఈ బిక్షపతి, డీఈ నాగేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ చిన్నారి నివాళి.. కన్నీటి దృశ్యం



**జహీరాబాద్ మే 6 ప్రజాబలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా జరా సంఘం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ మాతృమూర్తి మాతృశ్రీ అనసూయ మాత మంగళవారం శివైక్యం చెందిన విషయం తెలిసిందే. అదే గ్రామానికి చెందిన చిన్నారి దాక్షాయిని ప్రతిరోజూ తన తండ్రితో కలిసి అమ్మ దర్శనానికి వచ్చేది. బుధవారం కూడా రోజువారిలాగే అమ్మ దర్శనం కోసం ఆశ్రమానికి వచ్చింది. కానీ అమ్మ కనిపించకపోవడంతో అక్కడ ఉన్న అమ్మవారి ఫోటోను చూసి చిన్నారి ఒక్కసారిగా కన్నీళ్లుపెట్టింది. అనంతరం అమ్మవారి ఫోటోకు ముద్దుపెట్టి నివాళు లర్పించింది.

ఈ హృదయ విదారక దృశ్యం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిన్నారిని చూసిన ఆశ్రమ వాసులు, ఆ ఫోటోలు చూసిన మాతృశ్రీ భక్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

## కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలి ::

## మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 06 2026 ఏటూరు నాగారం**కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏటూరు నాగారం మండలం 16.50 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న కొండాయి వంతెన నిర్మాణ పనుల పురోగతిని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొండాయి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం 16.50 కోట్ల రూపాయల నిధులతో వంతెన నిర్మిస్తుందని తెలిపారు. యుద్ధ ప్రతిపాదికన వంతెన నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. జూన్ – జూలై నాటికి ప్రజలకు వంతెన అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వరద ప్రవాహం గ్రామం లోకి పోటెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండాయి గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com